


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

epaper.vaartha.com WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 195 పేజీలు: 12 వెల: 6.50





రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణతో వెలిగిపోతున్న సచివాలయ భవనాలు

## విద్యుత్తు దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలోని సచివాలయం, శాసన,శాసనమండలి భవనాలు రంగు రంగుల దీపాల అలంకరించారు. అలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ శాసనసభ ప్రాంగణం వద్ద స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ప్రాంగణం వద్ద మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తారు.

## ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణకు సంబంధించిన వివాదంపై ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు గురువారం తన వాదనను సమర్పించింది. నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని ఇసి పేర్కొంది. చనిపోయిన, వలస వచ్చిన, బదిలీ అయిన ఓటర్ల జాబితాను సుప్రీంకోర్టుతో పంచుకునేందుకు ఇసి అంగీకరించింది. ఈ సందర్భంగా ఈ నెల 19 వరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల గుర్తింపును బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఇసి ఆదేశించింది. ఈనెల 22 నాటికి సమ్మతి నివేదికను సమర్పించాలని సూచించింది. విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలు ద్వేషపూరిత వాతావరణంలో పని చేస్తున్నప్పటికీ వివాదాస్పదం కాని నిర్ణయం ఏదీ లేదని ఇసి పేర్కొంది. రాజకీయ పార్టీల మధ్య సంఘర్షణలో చిక్కుకున్నామని వారు గెలిస్తే ఈవీఎంలు మంచివని అంటారని లేకపోతే నిందలు వేస్తారని ఆరోపించింది. ఓటర్ల ప్రత్యేక సవరణ నేపథ్యంలో బీహార్‌లో దాదాపు 6.5కోట్ల మంది ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే, చనిపోయిన, వలసవచ్చిన, బదిలీ ఓటర్ల వివరాలను ఎందుకు చెప్పడం లేదని ఇసిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో ఈ పేర్లను ఎందుకు ఉంచకూడదని అడిగింది. దాంతో బాధితులు 30 రోజుల్లో దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని చనిపోయిన, బదిలీ అయిన, వలస వెళ్లిన వ్యక్తుల జాబితాను రాజకీయ పార్టీలకు ఇవ్వామని ఈసీ సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపింది. దీనికి న్యాయస్థానం స్పందిస్తూ పౌరుల హక్కులు రాజకీయ పార్టీల కార్యకర్తలపై ఆధారపడి ఉండకూడదని తాము కోరుకుంటున్నామని పేర్కొంది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో పేర్లను ప్రదర్శించడం వల్ల అనుకోకుండా జరిగిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని.. ఈ విషయంలో సదరు ఓటర్ల కోసం పబ్లిక్ నోటీసు జారీ చేసే విషయాన్ని పరిశీలించాలని ఇసికి సూచించింది.

## రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపికైన సీమ రైల్వే ఎంఎస్సి రాజగోపాల్‌రెడ్డి



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వేరక్షక దళం సహాయ సెక్యూరిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె రాజగోపాల్‌రెడ్డి విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపికయ్యారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో సమర్థవంతంగా, అంకితభావంతో పనిచేస్తున్న ఆయన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపిక చేసింది. కొసావో, దక్షిణ సూడాన్‌లలో ఐక్యరాజ్య సమితి శాంతి స్థాపన యంత్రాంగానికి భారతదేశం నుంచి పోలీసు సలహాదారుగా ప్రాతినిధ్యం వహించారు. 2012లోసైతం ప్రతిభావంతమైన విశిష్ట సేవలందించినందుకు ఇండియన్ పోలీసు మెడల్‌తో పాటు ఐక్యరాజ్యసమితి నుండి 4శాంతి స్థాపన పతకాలు, రైల్వే మంత్రి, ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్, జనరల్ మేనేజర్ ప్రతిభా పురస్కారాలను ఆయన అందుకున్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

>> సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోమన్న ధృఢనిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. దేశంలో తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముంచెత్తిన వాన

>> దంతో నాలుగు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొండ ప్రాంతంలో శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇల్లు రక్షణ గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ పరిణామాల నడుమ రాగల 24 గంటల్లో తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు మరియు యానాం ప్రాంతాలల్లో ఆకస్మిక వరదల ప్రమాద సూచికను భారత వాతావరణ శాఖ సూచిస్తోంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం రేపు బలపడి అల్పపీడనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం పశ్చిమ మధ్య వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి జగన్నాథ కుమార్ చెప్తున్నారు. రాగల వారం పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ రోజు శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడులకు ఎల్లో ఎలెర్ట్ జారీ చేసారు. గడిచిన 24 గంటల్లో ఏలూరులో 22 సెం.మీ, ముమ్మిడివరం 18, అమలాపురంలో 13 సెం.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో స్థానిక ప్రమాద సూచిక ఎగురవేసినట్టు చెప్పారు. దక్షిణ ఒడిశాఉత్తర ఆంధ్రప్రదేశ్ మీదుగా పశ్చిమవాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి బికనీర్, బనస్థలి, గుణ, దామోలి, బిలాస్‌పూర్, కళింగపట్నం గుండా వెళుతుంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా ప్రాంతాలలో భారీ నుండి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు అల్పపీడనం గమనం దిశగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సన్నాహాలు చేసుకుంటుంది. పొన్నూరు నియోజకవర్గంలోనూ వర్షం వణికించింది. పొన్నూరు ఆర్టీసీ డిపో వద్ద మోకాళ్ల లోతు నీరు నిలిచింది. నారాకోడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు నీట మునిగాయి. వర్షాలకు యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు.

బాపట్ల జిల్లాలోనూ విస్తారంగావర్షాలు కురిశాయి. చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, కారంచేడుల్లో రెండ్రోజులుగా వానలు దంచికొడుతున్నాయి. చీరాలలో ప్రధాన రహదారులు జలమయమై చిరువ్యాపారులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కారంచేడులో లోతట్టు కాలనీల్లోకి నీరు చేరింది. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల్లో పొలాలు చెరువులుగా మారాయి. కొమ్మమూరు కాల్వకు భారీగా వరద వచ్చింది. మరో రెండ్రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికతో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హై అలర్ట్ ప్రకటించారు. పల్నాడు జిల్లాలోనూ కుండపోత వాన కుమ్మేసింది. గురజాల నియోజకవర్గంలో నక్కల వాగు పోటెత్తుతోంది. పెదకూరపాడు నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పరసగుంటూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సత్తెనపల్లిఅమరావతి మార్గంలో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. పెదకూరపాడుఅబ్బరాజుపాలెం మధ్య కోల్డ్ స్టోరేజ్ సమీపంలో నీటి ప్రవాహానికి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు కొట్టుకుపోగా పోలీసులు కాపాడారు.

విజయవాడలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. అనేక రహదారులపై వరద పారింది. కొన్నిచోట్ల ద్విచక్రవాహనాలు మునిగాయి. 2 అడుగులకుపైగా నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కొంతమంది వాహనాలను తోసుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ముంపు ప్రాంతాల్లో విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పర్యటించారు. వరద నీటిని ఎప్పటికప్పుడూ క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ డివిజన పరిధిలోని 7 మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సహాయ చర్యల కోసం ఆర్డీవో బాలకృష్ణ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. జగ్గయ్యపేట, చందర్లపాడు, కంచికచర్ల మండలాల పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. నందిగామ మండలం దాములూరు వద్ద వైరా ఏరు పోటెత్తింది. దీంతో రాకపోకలు నిలిపివేశారు. మునేరు పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలకు రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. కుంచనపల్లి వద్ద పొలాల్లోపెద్దఎత్తున నీరు నిలిచి ఆకుకూరలు, పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అమరావతి రాజధాని నగరంలో జిఎడి టవర్ల ర్యాఫ్టుల్లో రెండు వర్షపునీటితో నిండాయి.



ముప్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

## విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న నాగార్జునసాగర్

### 26 క్రస్టు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 14:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది ఈ అద్భుత దృశ్యాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు,గురువారం రాత్రి ప్రాజెక్టుకు ముప్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతుల వెలుగుల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది,ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,ఇన్ ఫ్లో 172590క్యూసెక్కులుగా ఉంది,ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,02,956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదలచేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 587.20 అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.6838,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 1,540,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా29,516 క్యూసెక్కులు,క్రస్ట్ గేట్లు ద్వారా20,3502 క్యూసెక్కులుఎస్ఎల్‌బీసీద్వారా2,400 క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 2,35,925 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దిప్వకు విడుదలవుతుంది.

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే

>> 7638 ఓట్లు పోలుకాగ టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి 6716 ఓట్లు దక్కగా వైఎస్సార్సీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు మాత్రమే దక్కాయి. ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థి 6267 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12780, వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6513 ఓట్లు వచ్చాయి. ఇదొక సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటిసారి పులివెందులలో టిడిపి మెజార్టీ వచ్చాయి. అయితే వైఎస్సార్సీ పెద్దగా పట్టించుకోలేదు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కడప జిల్లాలో 7 స్థానాల్లో టిడిపి విజయం సాధించగా, 3 సీట్లతో వైఎస్సార్సీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం జరిగిన జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం రెండు చోట్ల గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఒంటిమిట్టలో 30 ఏళ్ల చరిత్రకు తిరగరాశారు. ఇక్కడి ఎన్నికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒంటిమిట్టను ఒంటిచేత్తో గెలిపించారు. వైఎస్సార్సీ కోటను బద్దలు కొట్టి దేశం జెండాను ఎగురవేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఓడిపోయినప్పటికి నియోజకవర్గంలో వైఎస్సార్సీకి గెట్టి పట్టున్న ఒంటిమిట్టలో పాగా వేసి మంత్రి మండిపల్లి తన సత్తా చాటారు. 2014, 2019 మధ్యలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా పులివెందుల నియోజకవర్గంలో అన్ని జడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలను ఆ పార్టీ గెలుచుకుని పట్టు నిలుపుకుంది. ఈసారి మాత్రం ఫలితాలు అందుకు భిన్నంగా రావడంతో వైకాపా నేతలు ఢీలా పడ్డారు. ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని ముఖ్యంగా పోలీసులు టిడిపికి కొమ్ము కాశారని సాక్షాత్తు డిఐజి కోయ ప్రవీణ్‌పైనే జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. గత వైఎస్సార్సీ జమానాలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని మంత్రులు సవిత, రాంప్రసాద్‌రెడ్డిలు జగన్‌కు కౌంటర్ ఇచ్చారు.

## పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

>> కృష్ణ గండెం,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు బొడ్డు.,ఎస్ఐ సీతారామరాజు, ఎఎస్ఐ చంద్రశేఖర్ పెద్దిరెడ్డి,ఎఎస్ఐ నాగమల్లేశ్వరరావు విస్సారపు, ఎఎస్ఐ వెంకట రామశర్మ బుర్రా,ఎఎస్ఐ ఉస్మాన్‌ఘనీఖాన్ నయిబ్, ఎస్ఐలు గోపాల్ కరువా, కోటేశ్ కట్టకోట, ఎఎస్ఐలు నాగేశ్వరరావు దొమ్మేటి, సీతారామంజనేయులు పామర్తి, నాగబాబు కొప్పిశెట్టి,హెడ్ కానిస్టేబుళ్ళు గోపాలకృష్ణ గుబ్బాల, సురేష్‌కుమార్ మురుగేషన్,ధనం గడ్డలకు ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. కరెక్షనల్ సర్వీసు పతకాలు డిప్యూటీ డీఐజీ డాక్టర్ వరప్రసాద్ మామిళ్ళపల్లి. చీఫ్ హెడ్ వార్డెర్ రవికుమార్ కరణం,మెడ్ వార్డర్ వీరవెంకటసత్యనారాయణ తలపర్తికి లభించాయి.

# మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

**విజయవాడఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈమేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని సిఎం చంద్రబాబు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్లమంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**మహిళలకు తగ్గనున్న ప్రయాణ ఖర్చులు..**

ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.

# విజయవాడలో నేడు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ముస్తాబవుతోంది. వేడుకల సందర్భంగా నగరంలో శుక్రవారం ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. ఆగస్టు 15న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయన్నారు. ఉదయం 7 గంటల తర్వాత కంట్రోల్ రూమ్ నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు వెళ్లు అన్నీ వాహనములను ఆర్టీసీ వై జంక్షన్ నుంచి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్ చుట్టుగుంట, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపునకు మళ్లిస్తామన్నారు. బెంజ్ సర్కిల్ వైపు నుంచి బందర్ రోడ్ లోనికి వచ్చే వాహనాలను ఫకీర్ గూడెం, స్క్యూ బ్రిడ్జ్, నేతాజీ బ్రిడ్జ్, బస్టాండ్ వైపుకి మళ్లిస్తామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. రెడ్ సర్కిల్ నుంచి ఆర్.టీ.ఏ జంక్షన్, శిఖామణి సెంటర్ నుంచి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. బెంజ్ సర్కిల్ నుంచి డీ.సీ.పీ. బంగ్లా కూడలి వరకు (యం.జీ. రోడ్ నందు )ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తామన్నారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్.టీ.సీ "వై" జంక్షను నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు ఆర్.టీ.సీ బస్సులు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఆర్.టీ.సీ. 'వై' జంక్షను నుంచి బందరు రోడ్డు, రూట్ .నెం.5 లో వెళ్లు ఆర్టీసీ సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్లి అక్కడనుంచి బెంజ్ సర్కిలు వైపునకు వెళ్తాయని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. ఎఎ పాస్ కలిగిన వారు గేట్ నం.3 (ఫుడ్ కోర్ట్) నుంచి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయాలనీ సూచించారు.ఏ1, ఏ2 పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. బి1, బి2 పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టేడియంకు ఎదురుగా వున్న ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్క్ చేసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులు, ఇతర ఆహ్వానితులు వాటర్ ట్యాంక్ రోడ్డులోని గేటు నెం.6, 7 ద్వారా ప్రవేశించాలని తెలిపారు. మీడియా, పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియం లోపలికి అనుమతిస్తామన్నారు. వీరు తప్పనిసరిగా ఫొటో, అక్రిడేషన్ కార్డు, ఫొటో ఐడి కలిగిన కార్డ్‌నీ ధరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 8 గంటలలోపు స్టేడియం వద్దకు చేరుకోవాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

15-08-2025,శుక్రవారం
(స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
సప్తమి రా.11.50
అశ్విని ఉ.7.36
వర్జ్యం : సా.4.36-6.06
దు.ఉ.8.24-9.15, 2) మ.12.38-1.29
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** బంధువులు, సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తు సేకరణ.

**సింహం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటన యోగం.

**ధనుస్సు:** వనులు నకాలంలో పూర్తిచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. వాహన యోగం.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కిష్టావర్‌లో వర్షబీభత్సానికి దెబ్బతిన్న కార్లు

## జమ్ము-కాశ్మీర్‌లో వర్ష బీభత్సం

>> చేపట్టింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యలో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలు ఆయన సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

## వికసిత్‌భారత్ సందేశంతో పంద్రాగస్టు వేడుకలు

### 11వేల మందితో ఎర్రకోట చుట్టూ భారీ బందోబస్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలకోసం ఎర్రకోట ముస్తాబయింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత ఎర్రకోట బురుజుపైనుంచి ప్రధాని నరేంద్రమోడీ చేసే కీలక ప్రసంగంపైనే అందరూ ఆసక్తిచూపుతున్నారు. ప్రతి ఏటా స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ఏదో ఒక కొత్త ప్రతిపాదనను ప్రకటించే మోడీ ఈ సారి ఏం ప్రకటిస్తారన్న ఉత్కంఠ పెరిగింది. మొత్తం ఐదువేల మందికిపైగా విశిష్ట అతిథులు వస్తారనిఅంచనా. వీరిలో 1500 మందికి పైగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలనుంచి సాంప్రదాయ వస్త్రధారణతో వస్తారని కేంద్ర సమాచారశాఖప్రకటించింది. కేంద్ర మంత్రులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు కూడా హాజరవుతారు. వికసిత్ భారత్-2047, నవీనభారత్ రూపొందిద్దాం అన్న సందేశాత్మక నినాదంతో ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. 2047 నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతున్నందున అదే సందేశంతో అభివృద్ధిదిశగా ముందుకు వెళ్లే సందేశం ఇవ్వాలని ఎన్డీయే సర్కారు నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎర్రకోటవద్దకు వచ్చినవెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతరసీనియర్ అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 96 మందిసిబ్బంది ఉన్న ఉమ్మడి సాయుధ దళాల బృందం గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫ్లాయింగ్ అధికారి రషిక శర్మ పిఎంను జాతీయ పతాకం ఎగరవేసేందుకు తోడ్కొని వెళతారు. నేషనల్ ఫ్లాగ్ గార్డ్, దేశభక్తి వందనం చేస్తుంది. ఎయిర్‌ఫక్షర్స్ బ్యాండ్, అగ్నివీర్‌వాయు సంగీతకారులు జాతీయ గీతం ఆలపిస్తారు. రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పైనుంచి పూలు జల్లుతాయి.

## పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పిటిసి ఉపఎన్నికల రీపోలింగ్‌పై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించిన వైఎస్సార్సీ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు కొట్టివేసింది. పులివెందులలో15, ఒంటిమిట్టలోని30 జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసిది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉపఎన్నిక రీపోలింగ్ అంశంపై ఎన్నికల సంఘం (ఇసి) నిర్ణయం తీసుకుంటుందని స్పష్టంచేసింది. అయితే ఇసి నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు ఉపఎన్నికను ఆగస్టు 12వ తేదీన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పులివెందుల టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డి. సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. ముప్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోందంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు. ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది.దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతిఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ సూచించారు. నుదిటి సింధూరం చూసి కాల్చి చంపేసే ఉగ్రమూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

15-08Pg3exHMNWJQE.qxd:15-08Pg3exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1

: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
15-8-2025 శుక్రవారం
సంపుటి: 31 సంచిక: 195
పేజీలు: 12 వెల: 6.50



శుభాకాంక్షలు
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే

## జెడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో జగన్‌కు షాక్

## పులివెందుల వైఎస్సార్సీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు



పులివెందుల టిడిపి విజేత మారెడ్డి లతా రెడ్డి



ఒంటిమిట్ట టిడిపి విజేత ముద్దు కృష్ణారెడ్డి

**కడప, ఆగస్టు 14, ప్రభాతవార్త బ్యూరో :** జడ్‌పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు షాక్ తగిలాయి. గురువారం వెలువడిన ఫలితాలు వైఎస్సార్సీకి చేదు అనుభవాన్ని మిగిల్చాయి. పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలకు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. పులివెందులలో వైఎస్సార్సీకి డిపాజిట్ గల్లంతైంది. ఆపార్టీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు లభించాయి. దీంతో కూటమి నేతలు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంచేశారు. అయితే ఊహించనివిధంగా తెలుగుదేశం పార్టీ పులివెందులలో పాగా వేయడం చర్చనీయాంశమైంది. పులివెందులలో మొత్తం >>2



# 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

## స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చరిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషమని అన్నారు. అయితే, ఈదాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక >>2



రాష్ట్రపతి పతకాలకు ఎంపికైన భద్రయ్య చెన్నుపాటి, రాజీవ్‌కుమార్ గోపు

# ఇద్దరు పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

## ఈగిల్ చీఫ్ రవికృష్ణ సహా 20మందికి ఉత్తమ సేవా పతకాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పతకాలు లభించాయి.ఎస్పీగా పనిచేస్తున్న భద్రయ్య చెన్నుపాటికి, డిఎస్పీ రాజీవ్‌కుమార్ గోపుకు ఈ అవార్డులు లభించాయి.భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ డికె ఘోష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. ఇక ఈగిల్ విభాగం డిఐజీ రవి కృష్ణ ఆకేతో సహా 20మందికి ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. లభించాయి. డిఎస్పీ శ్రీనివాసరావు వల్లూరి,డిఎస్పీ వీరవెంకట ప్రతాపకుమార్ తోట,అస్సిస్టెంట్ కమాండెంట్ కోదండర్శి రామచంద్రరాజు,ఇన్‌స్పెక్టర్ గోవిందరాజు మామిడి ఇన్‌స్పెక్టర్ రామ >>2

# ముంచెత్తిన వాన

## స్తంభించిన జనజీవనం, ఆరుగురి మృతి

## నీటమునిగిన పంటచేలు, ఆగిన రవాణా

## మరో 24 గంటలు అల్పపీడన ప్రభావం



అమరావతి ప్రాంతంలో వరద నీట మునిగిన పంటచేలు



విజయవాడలో కొండచరియ విరిగిపడి కూలిన ఇల్లు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రమాదకర ప్రవాహాలకు అనేక గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. పంటలు నీటమునగడంతో రైతులు బావురుమంటున్నారు.అనుహ్యాంగా పంట నష్టం వాటిల్లింది.గురువారం అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి భారీవర్షాలు కారణంగా చోటు చేసుకున్న ప్రమాదాల్లో ఇప్పటి వరకు ఆరుగురు మరణించారు. భారీ వర్షాల దృష్ట్యా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది,విజయవాడ నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి టైలర్ పేట వీరయ్య వీధిలోని కొండపైన నిర్మించిన ఇల్లు కూలింది. కింద ప్రాంతంలో ఉన్న ఇళ్లపై పడ >>2

# మేఘ విస్ఫోటం

## జమ్ము-కాశ్మీర్‌లో వర్ష బీభత్సం

### కిష్టావర్, పహాల్గాంలో క్లౌడ్ బరస్ట్

### మాచైల్ యాత్ర మార్గంలో 50 మంది యాత్రికులు మృతి

### 220 మంది పైగా ఆచూకీ గల్లంతు

### హిమాచల్‌లోనూ కుంభవృష్టి

**శ్రీనగర్, ఆగస్టు 14:** జమ్మూ కాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం మేఘ విస్ఫటనం సంభవించింది. ఆ క్రమంలో 50 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. సుమారు 220మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అధికారులు చెపుతున్నారు. 70 మందిని ఇప్పటివరకూ సహాయక బృందాలు రక్షించాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు >>2

# ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

## ఇసికి సుప్రీం కోర్టు ఆదేశం

2లో

# మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

## స్త్రీశక్తి పేరుతో పథకాన్ని ప్రారంభించనున్న సిఎం



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వదేశీని స్వీకరించి, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేయండి.



**ఆర్థిక స్వాతంత్ర్యం** ఆక్స్‌ఫామ్ గ్లోబల్, యు.కె. మరియు మరికొన్ని ఏజెన్సీలు నిర్వహించిన ఆర్థిక స్వేచ్ఛ సర్వేలు 1765 మరియు 1900 మధ్య కాలంలో విదేశీ కంపెనీలు మరియు దురాక్రమణదారులు భారతదేశం నుండి 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువైన ఆస్తులను దోచుకున్నాయని వెల్లడించాయి. నేటికీ, అనేకవిదేశీ కంపెనీలు వాణిజ్యం పేరుతో దేశం నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని స్వదేశీ ద్వారా ఆపివేసి భారతదేశాన్ని ఆర్థిక సూపర్ పవర్‌గా మారుస్తామని స్వామీజీ ప్రతిజ్ఞ చేశారు. దాతృత్వానికి సంపద - పతంజలి తన లాభాలలో 100% భారత మాత సేవలో పెట్టుబడి పెడుతోంది. అది అలాగే చేసింది, చేస్తోంది కూడా మరియు అలాగే కొనసాగుతుంది. నేడు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు, మాతృదేశం కోసం అమరవీరుల కలల సాఫల్యానికి 100% స్వదేశీని స్వీకరించాలని ప్రతిజ్ఞ చేద్దాం.

**విద్యా స్వేచ్ఛ** 1835లో మెకాలే తీసుకొచ్చిన బానిసత్వానికి దారితీసే విద్యా వ్యవస్థను కూల్చివేయండి. మీ పాఠశాలలను భారతీయ శిక్షా బోర్డు (BSB)తో అనుబంధించండి. గొప్ప వ్యక్తిత్వాలు, నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వం కలిగిన యువతరాన్ని పెంచడానికి భారతమాతను బానిసత్వ విద్య నుండి విముక్తి చేయడానికి BSBతో అనుబంధించబడిన పాఠశాలల్లో మీ పిల్లలకు విద్యను అందిస్తామని ప్రతిజ్ఞ చేయండి.

**వైద్య స్వేచ్ఛ** పతంజలి మరియు ఆయుర్వేదాన్ని అప్రతిష్టపాలు చేయడానికి డ్రగ్ మాఫియా మరియు వైద్య మాఫియా చేసిన కుట్ర విఫలమైంది. చివరికి నిజం గెలిచింది. వ్యాధులను నిర్వహించడానికి సింథటిక్ మందులను బహిష్కరించండి. యోగా మరియు ఆయుర్వేదంతో వ్యాధులను వదిలించుకోవడానికి, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలలో వైద్య చికిత్స తీసుకోండి. పతంజలి పరిశోధన మరియు ఆధారాల ఆధారిత మందులను స్వీకరించండి. ఉచిత వైద్య సంప్రదింపుల కోసం సంప్రదించండి: 18002961111

ఉత్తమ ఇంటిగ్రేటెడ్ చికిత్స కోసం పతంజలి వెల్నెస్, యోగగ్రామ్, నిరామయంకు రండి. బుకింగ్ కోసం సంప్రదించండి: 8954666111, 8954666222 %ఔ%ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు%రి

**సైద్ధాంతిక మరియు సాంస్కృతిక స్వేచ్ఛ** సనాతన ధర్మాన్ని యుగ ధర్మంగా స్థాపించడానికి పతంజలి సంస్థ మరియు వ్యవస్థలో చేరండి, శాశ్వత విలువలు, ఆదర్శాలు మరియు జీవన సూత్రాలను రూపొందించడం ద్వారా సనాతన ధర్మం ప్రతి వ్యక్తి జీవనశైలి. యోగా గురువు స్వామి రామ్‌దేవ్ జీని ప్రతిరోజూ ఉదయం 5:00 నుండి 7:30 వరకు మరియు రాత్రి 8:00 గంటలకు ఆస్థా LIVE ఛానెల్‌లో చూడండి. ఛానల్ లేదా ప్రతి ఉదయం 7:56 గంటలకు INDIA TV ఛానల్ & రాత్రి 9:00 గంటలకు संस्कार THE CHANNEL OF INDIA




**దంత సంరక్షణ** దేశంలోనే నంబర్ 1 టూత్‌పేస్ట్ మరియు తాజాదనం యొక్క కొత్త అవతార్ దంత్ కాంతి ఫ్రెష్ యాక్టివ్ జెల్.

**కేశ సంరక్షణ** ఈ ఉత్పత్తులు జుట్టు రాలడం మరియు చుండ్రు మొదలైన వాటిని ఆపడానికి మూలికల శక్తితో సహజ పోషణను అందిస్తాయి.

**వ్యక్తిగత సంరక్షణ** కలబంద, పసుపు, గులాబీ మొదలైన వాటి అద్భుత లక్షణాలను కలిగివున్న ఉత్పత్తులతో సహజంగా మెరిసే చర్మాన్ని పొందండి.




**ఆహార ఉత్పత్తులు** ఈ శ్రేణిలో దేశంలోనే నంబర్ 1 ఆవు పాల బిస్కెట్లు, ట్రాన్స్ ఫ్యాట్స్ లేని మరియు శుద్ధి చేసిన పిండి ఆరోగ్యకరమైన కుకీలు మరియు నూడుల్స్, దేశంలో నంబర్ 1 ఆవు నెయ్యి, ఆవాల నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ మరియు ఇతర ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ఉన్నాయి.

**ఆరోగ్య సంరక్షణ** పతంజలి మందులన్నింట దేనిపైనా నిషేధం లేదు. మా అన్ని మందులు పతంజలి కేంద్రాలు మరియు ప్రధాన దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి.

**ఇంటింట సంరక్షణ** హానికరమైన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులను బహిష్కరించండి మరియు దేశ సేవకు దోహదపడటానికి పతంజలి స్వదేశీ మరియు సాత్విక ఉత్పత్తులను స్వీకరించండి.

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అవినీతే అసలు సమస్య!


ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మంకాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. అందులో అది సాధారణ నేరం కాదు. ప్రజల దైనందిన జీవితాలను దుర్భరం చేసే మహాపాతకం. ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన వనరులు, అవకాశాలు న్యాయం వంటి వాటిని సామాన్య జనం అందుకునే అవకాశం లేకుండా చేసే దుష్టశక్తి అది. స్వాతంత్య్ర పోరాటం తర్వాత అవినీతిని పారద్రోలేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు మహాత్ముడే ఆనాడే పిలుపునిచ్చారు. కానీఅవన్నీ మాటలకే మిగిలిపోయాయి. అవినీతికి పాల్పడేవారిసంఖ్య ప్రస్తుతం దేశంలో కోట్లల్లో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామనిపాలక పెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతో సహా అనేక మంది ముఖ్యమంత్రులు,అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదలిపెట్టే ప్రసక్తే లేదని సందర్భాలు వచ్చినప్పుడల్లా పాలకులు పదేపదే వల్లిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీచేసినా అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. కొందరు నేతలు అవినీతి కూపంలో దిగబడి కేసులతో జైళ్లపాలైనా అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రధానంగా గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అవినీతి అదుపు తప్పుతుందనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఈ అక్రమ సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు, క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఏ పథకాన్ని అయినా తీసుకోండి. ప్రాజెక్టులైనా పరిశీలించండి. అవినీతి ఆరోపణలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అవినీతి ఆరోపణలపై విచారణ చేయించడం సర్వసాధారణమైంది. వాటిలోకూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ, వృద్ధాప్య పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోంచేస్తున్నారో తెలియని విషయం కాదు. అందుకే అభివృద్ధి, అవినీతి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి అక్కడే ఏదోఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. కానీ మనది ప్రజాసంక్షేమ ప్రభుత్వం. ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరిస్తూ పురోగాభివృద్ధివైపు పయనించాల్సిందే. అందుకే దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి? ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేరు. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అవినీతిని నియంత్రించేందుకు దాదాపు ఏడు దశాబ్దాల క్రితమే రాష్ట్రాల్లో అవినీతి నిరోధకశాఖను కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలుచేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. చివరకు ఆస్తులను రికవరీ చేస్తున్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. ఒర్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోతాం అన్నట్లుగా అవినీతి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెంత మందిపై చర్యలు తీసుకున్నా అవినీతి ఆగడం లేదు. రోజురోజుకు విజృంభిస్తున్నది. చిన్నచిన్న అధికారులను పట్టుకున్నా వందలాది కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు కనుగొంటున్నారు. అవినీతి అధికారుల్లో భయభక్తులు లేకుండాపోతున్నది. కీలకపదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు మరికొందరు రాజకీయ నాయకులవల్లనే ఈ పరిస్థితిఏర్పడుతున్నది.వారి రాజకీయ అధికారం ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశంనుంచి అవినీతి పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుంకట్టడం అంటే గొంగడిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనాఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులనుఒప్పించి,మెప్పించి దేశవ్యాప్తంగా అప్పుతెచ్చుకుంటున్న లక్షలాది కోట్లరూపాయలకు వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించరాదు.అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగ తెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను చూసుకోగలిగితే చెడు అనేది సమసిపోతుంది.



సోక్రటీస్

# స్వాతంత్య్ర ఫలాలు అందరికా! కొందరికేనా?

**ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురా శను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్య ర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళం కిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించ బడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షి స్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించా లి. స్వాతంత్య్ర ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది.**



మేకిరి దామోదం

భారత దేశంలో ముష్కర బ్రిటిష్ నిరంకుశ పాలనను అంతం చేయడానికి మన సమరయోధుల చైతన్యం, ఉత్తేజం,పోరాటం, త్యాగం అనన్య సామాన్యం. ఆ తర్వాత ప్రజాస్వామ్య పాలనలో అభివృద్ధి జరిగింది గోరంత, జరగాల్సింది కొండంత ఉంది. మన తర్వాత స్వాతంత్య్రం పొందిన చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే ముందు ఉన్నాయి. పాలకుల ప్రచారం చేస్తుంది నాణేము(క్రైన్)కి ఒకవైపే, మరోవైపు దేశంలో అసమానతలు, పేదరికం,అవినీతితో జాతి సంపదంతా కొద్దిమంది నాయకుల, వ్యాపార కార్పొరేట్ దిగ్గజాల చేతిలో ఇంకెన్నాళ్లు? నాటి స్వాతంత్య్రోద్యమ స్ఫూర్తితో సంపదను వారి చెర నుండి విడిపించి సమంగా పంచేలా భరతజాతి నిర్లిప్తత వీడి మరో పోరాటానికి సిద్ధమవ్వాలి. దేశానికి స్వాతంత్య్రం సాధించి పెట్టిన సమరయోధులు నిస్వార్థంగా వారి ఆస్తిపాస్తులను, లక్షల్లో సంపాదించే వృత్తులని వదులుకొన్నారు. ఆకలి, అవిద్య, నిరుద్యోగం, పేదరికం వంటివి నిర్మూలించబడాలని పరితపించారు. అలా భారతీయుల జీవితాల్లో స్వేచ్ఛా, స్వాతంత్య్రాల కోసం ప్రజాసేవకు అంకితమైన ఆనాటి నాయకులు తమ సర్వస్వం ధారపోసినారు. వారి త్యాగాలకు వెలకట్టలేం, అలా కష్టపడి సాధించిన స్వేచ్ఛా, స్వాతంత్య్రాన్ని ఆ తర్వాత ప్రజాపాలన కాలంలో 'చీమలు పెట్టిన పుట్టలోకి పాములు దూరినట్లు' రాజకీయాల్లోకి నేరగాళ్లు, వ్యాపారులు, ప్రజాసేవ పేరుతో నాయకులై జాతి వనరుల(సంపద)ను పప్పు బెల్లాల్లా వంతుల వారీగా పంచుకు తింటున్నారు. మనదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78ఏళ్లకు చేరిన ప్రజాపాలనలో సామాన్యుల ధన, మాన, ప్రాణాలకు కనీస రక్షణలేని పరిస్థితులు దాపురించాయి. స్వేచ్ఛా, స్వాతంత్య్రాల భావన ఢిల్లీ నుండి పల్లె దాకా ప్రతి ఇంటికి నమ్మకాన్ని నింపిందా అంటే లేదని చెప్పక తప్పదు. ఎందుకంటే? ఒకరి చేతిలో లక్షల కోట్ల సంపద ఉండగా, మరొకరి చేతిలో భిక్ష పాత్ర ఎందుకు ఉంది? విద్య, వైద్యం పేదలకు, సంపన్నులకు ఎందుకు వేరువేరుగా ఉన్నాయి.? ఆర్థిక, సామాజిక, రాజకీయ అవకాశాల్లో అంతరాలు, అసమానతలు అధికంగా ఉన్న సమాజంలో ప్రగతి ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ కావట్లేదన్నది ఎవరు కాదనలేని వాస్తవం. మనం ఏర్పరుచుకున్న అత్యున్నత రాజ్యాంగంలోని నిర్దేశాలైన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్యాయాన్ని అందించడంలో వ్యక్తి గౌరవాన్ని, స్వేచ్ఛను కాపాడడంలో రాజ్యం ఎవరి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదన్న అంశాలు నేటికీ సంపూర్ణంగా అమలుకు నోచుకోవడం లేదనేది చేదు నిజం. దేశవ్యాప్తంగా నేరగ్రస్త, స్వార్థపూరిత రాజకీయంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులపై నమోదైన అన్ని కేసుల్లోనూ ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడిఆర్) నిరుటి నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 16మంది ఎంపీలు,135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై దాష్టికాల కేసులో నిందితులుగా ఉన్నారు. ఏడీఆర్ క్రోడీకరించిన సమాచారం మేరకు 28 రాష్ట్రాలకు చెందిన1861 మంది శాసనసభ్యులు, 251మంది లోక్‌సభ ఎంపీలు వివిధ నేరాభియోగాలు నెత్తిన మోస్తున్నారు.




ఈ ఏడాది ఆరంభం నాటికి తాజాగా,మాజీ ప్రజా ప్రతినిధులపై దేశవ్యాప్తంగా 4,732 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అనర్హులను ఇలా అందలాలు ఎక్కిస్తున్న నేరమయ రాజకీయాలు మన ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అపహాస్యం చేస్తున్నాయి. వీరిపై విచారణను వేగవంతం చేసి అపరాదులుగా తేలిన నేతలకు త్వరగా శిక్ష పడేలా చేస్తేనే నేర రాజకీయాల ధృతరాష్ట్ర కౌగిలి నుంచి దేశానికి విముక్తి లభిస్తోంది. సామాజిక అంతరాలకు అతీతంగా ప్రజలందరి బాగుకోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల వృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన విధానాలు ప్రజాపాలనలో చిత్తశుద్ధితో అమలు జరగాలి. అవినీతి వటా వృక్షానికి తల్లివేరు రాజకీయ అవినీతే అంటూ ఎన్నో నివేదికలు ఉటంకించినాయి. ఆ మేరకు ప్రజాపనుల్లో అక్రమాల మేటలు వేస్తూ ప్రజాపాలనా కార్యాలన్నింటిలో అవినీతి, దుర్గంధం విస్తృత దుష్ప్ర భావం చూపుతోంది. భారీస్థాయి అవినీతి భాగోతాలు జాతి నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకాలవుతున్నాయి. 'పనిమంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలి పోయిందట'!.అడ్డదారిలో అక్రమాలకు పాల్పడిన అవినీతి సొమ్మును తినమరిగిన అధికారులు,రాజకీయ నాయకులు ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు.జనం సొమ్ముతో వారు చేపడుతున్న నిర్మాణాలు ఎన్నో మూన్నాళ్లకే పేకమేడల్లా కూలిపోతున్నాయి. నాణ్యత విలువల సంగతి దేవుడెరుగు,కనీస భద్రత ప్రమాణాలను పాటించకుండా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల తీరును వేడుక చూస్తున్న సర్కారు విధానాల మూలంగా సామాన్యుల ప్రాణాలు పోతున్నాయి. మనదేశంలో ప్రజాపనులన్నింటా లోపాలే. ప్రణాళికల నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలోనూ వైఫల్యాలే. సాధారణ మురుగు కాల్వలు మొదలు భారీ సాగునీటి ప్రాజెక్టుల దాకా ఏవి ఇందుకు అతీతం కాకపోవడమే దురదృష్టకరం. ఇలా అవినీతి వ్యవస్థాగతమైన భారతావని ప్రజా పనుల్లో అక్రమాలు అన్ని రాష్ట్రాలకు విస్తరించాయి. ప్రభుత్వాల ఉదాసీనత, పెడపోకడల వల్లే ప్రజాధనం దొంగల పాలౌతుంది. ఇలా అవినీతి గజ్జెగట్టి ఆడుతున్న విధానాలతో దేశ ప్రగతి పడకేస్తూ అసమానతలు, పేదరికం పెరుగుతోంది. మన రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఆ కోవలోకే వస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు సేవ చేస్తామని పాలకులైన నాయకులు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉండాల్సినవారే, అవినీతి, నేరాలు, అరాచకత్వంతో రాజ్యమేలుతున్నారు. వ్యక్తిత్వహీనులు చట్టసభల్లోకి అడుగు పెడితే,ప్రజాప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దాన్ని నివారించేందుకు ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు కాలపరిమితి విధించేలా వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలి. ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురాశను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్యర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళంకిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించబడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించాలి. స్వాతంత్య్ర ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది. ●

# పర్యాటక రంగం అభివృద్ధికి కృషి అవసరం


ఐ.ప్రసాదరావు

క్లౌడ్ బర్స్ట్‌తో మరుభూమిగా మారిన దైవభూమిగా పిలువబడే ఉత్తరాఖండ్ రాష్ట్రం మరోసారి ప్రకృతి ప్రతీకారానికి చిరునామాగా మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ముఖ్యంగా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా అనగా 2000 సంవత్సరం నుంచి మనదేశంలో తరచూ క్లౌడ్ బర్స్ట్‌లతో, వరదలతో దేశంలో చాలా ప్రాంతాలు ఆస్తి నష్టం, ప్రాణనష్టాలతో సతమతం అవుతున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం మానవ తప్పిదాలు. ముఖ్యంగా అడవులు నరికివేత, అక్రమ మైనింగ్,కొండలను తొలచడం, అక్రమ నిర్మాణాలు, కొండవాలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడం, వాతావరణ కాలుష్యం, పెట్రోలు డిజిటల్ వాడకం పెరగడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వేస్ట్, వ్యవసాయంలో పెస్టిసైడ్ వాడకం, కొండలను తొలిచి భారీ ప్రాజెక్టులు నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు నిర్మాణం, ఆధునికీకరణ పేరుతో చెట్లను నరకడం, రోడ్ల నిర్మాణం, ప్రకృతి వనరులు దోపిడి, పర్యాటకం అభివృద్ధి పేరుతో అడవులు కొండలు లోయలు కనుమరుగు చేస్తూ వివిధ నిర్మాణాలు చేపట్టడం, గ్లోబల్ వార్మింగ్ పెరగడం ఒకటా రెండా ఇలా అనేక విధ్వంసకరమైన నిర్ణయాల వలన తరచూ క్లౌడ్ బర్స్ట్, అకస్మాత్తుగా వరదలు రావడంతో లోతట్టు ప్రాంతాలు, అక్కడ ఉన్న గ్రామాలు, ప్రజలు, ఆస్తులు క్షణాల వ్యవధిలోనే కనుమరుగవుతున్నాయి. వందల కొద్దీ, వేలకొద్దీ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇలా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా పలు విపత్తులు సంభవిస్తున్నా ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ప్రభుత్వాలు, ప్రజలు, పర్యాటకులు ప్రవర్తించడంతో పలు విపత్తులు సంభవిస్తున్నాయి. ఇకనైనా మారకుంటే, భారీ మూల్యమే ఇంతకు పది రెట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది అని తెలుపుటలో అతిశయోక్తి లేదు. తస్మాత్ జాగ్రత్త పౌర సమాజమా మేల్కొనండి. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్ బర్స్ట్‌తో ధరాలీ గ్రామం చూస్తుండగానే కాల గర్భంలో కలిసిపోయింది. గతంలో కేరళలో వాయినాడ్‌లో సంభవించిన క్లౌడ్ బర్స్ట్, వరదలు, హిమాచల్‌ప్రదేశ్‌లో తరచూ సంభవిస్తున్న క్లౌడ్ బర్స్ట్‌లు, వరదలనుంచి ఎవరూ సరైన గుణపాఠాలు నేర్చుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో చెన్నైలో,ముంబైలో,బెంగళూరులో, హైదరాబాద్‌లో క్షణాల్లో కురిసిన విపరీతమైన భారీ వర్షాలకుసంభవించిన వరదలు వలన ఎంత భారీ నష్టం జరిగిందో మన అందరికీ తెలియనిదికాదు. గత ఏడాది బుడమేరు, తదితర వాగులు పొంగడం,కృష్ణానది వలన దాదాపు నెల రోజుల పాటు విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుని విలవిలలాడిన పరిస్థితి మన కళ్లముందే కదలాడుతుంది. అయినా ప్రకృతిపరిరక్షణ కోసం పరితపించే పరిస్థితి కనిపించడం లేదు.ఇటీవల కాలంలో తరచూ హైదరాబాద్ నగరం వరద నీటిలో మునుగుతూ తేలుతూఉంది. కేవలం కొన్నిగంటల వ్యవధిలో పదులసంఖ్యలో సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతూ మహానగ రాలు ముంపునకు గురవుతున్నాయి. దీనికిప్రధాన కారణం మానవ తప్పిదాలు, వాతావరణ మార్పులు.పర్యావరణ పరిరక్షణకు ఇకనైనా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు నిర్ణయాలుతీసుకోవాలి. సక్రమంగా చట్టాలు అమలు చేయాలి.అభివృద్ధిపేరుతోపర్యావరణాన్ని పాడుచేయరాదు. పర్యాటక రంగం అభివృద్ధికి, ప్రభుత్వాలు ఆదాయంకొరకు పచ్చని చెట్లను,అడవులను నిర్మూలన చేస్తే అంతిమంగా ప్రకృతి ప్రకోపానికి మనం అందరం బలికాక తప్పదు. ●

# భారత్ స్వాతంత్య్ర స్ఫూర్తికి దర్పణం గాంధీజీ

డా॥ విజయకుమార్

భారత స్వాతంత్య్ర పోరాట సంగ్రామ చరిత్రకు ముఖచిత్రం మన మహాత్మాగాంధీనే! ఇది వివాదరహితం! స్వాతంత్య్ర పోరాట ఫల పుష్పాలు వికసించిన తరుణంలో, దేశమంత సంబరపడుతున్న సమయాన, ఒక మత విద్వేషి జరిపిన కాల్పుల్లో మన మహాత్ముడు నేలకొరగడం చరిత్రలో చెరగని విషాధ ఘట్టం. 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5.17 గం॥లకు బాపూజీ న్యూఢిల్లీలోని బిర్లా మందిరంలో సర్వమత ప్రార్థనచేస్తున్న సమయంలో నాథూరాం వినాయక్ గాడ్సే అనే హిందూఛాందస వ్యక్తి పాయింట్ బ్లాంక్ రేంజిలో మూడు రౌండ్లు గాంధీ ఛాతీపై కాల్చాడు. జాతిపిత ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆకాశం నల్లబడింది, దేశ జన హృదయాల్లో కన్నీటి కలకలంసముద్రమై ఉప్పొంగింది. ఆ ఘటన నేటికీ ప్రజల హృదయాల్ని ఘోష పెడుతూనే వుంది. ఆ మహనీయుడిని ఒకసారి స్మరించుకొంటూ రెండు కన్నీటి బొట్లతో తర్పణం వదలుదాం. 75 సం॥ నిండినా ఆ మహనీయుని స్ఫూర్తి ప్రపంచ దేశాలెన్నింటిలోనో ఆదర్శంగా నిలుస్తున్నది. ఏయే దేశం వెళ్లినా ఆయన విగ్రహం మనకు కన్పిస్తుంది. ప్రపంచ మంతటా వందలాది విగ్రహాలు, గాంధీ బోధనలు స్మరణకు తెస్తూనే వున్నాయి. అమెరికా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్ళినా మనకు ఆయన విగ్రహం దర్శమిస్తుంది. మహాత్ముని చరిత్రకు ఎలాంటి సంబంధం లేకపోయినా, ఆ దేశంలో ఆయన పర్యటించక పోయినా ఆయన విగ్రహాలు మాత్రం కనిపిస్తుంటాయి. ఈ దేశంలో 30కిపైగా ఆయన విగ్రహాలు నెలకొల్పబడ్డాయి. భారతదేశానికి ఆవల ప్రపంచంలో ఎక్కువగా మహాత్మా గాంధీ విగ్రహాలు నెలకొన్న దేశం అమెరికా కావడం చాలా గొప్ప విషయమే! న్యూయార్క్‌ని స్క్వేర్ పార్క్‌లో 1986లో మొట్టమొదటి బాపూ విగ్రహాన్ని నెలకొల్పారు. మొట్టమొదటి సారిగా వాషింగ్టన్ డి.సి.లో ఆరంభించిన గాంధీ స్మారక సెంటర్ ఈ రోజుకు కూడా ఎంతో చురుకుగా పని చేస్తుండడం విశేషం. స్క్వేర్ పార్క్‌లో అనేక మంది స్వాతంత్య్రయోధుల విగ్రహాలు నెలకొని వుంటాయి. శ్రీ రజ్‌డమ్ అధ్యక్షతన అట్లాంటా కేంద్రంగా ఏర్పడ్డ అమెరికా గాంధీ ఫౌండేషన్ దేశమంతటా అనేక విగ్రహాలు నెలకొల్పేందుకు దోహదపడింది. ఈ కృషికే రజమ్ 2013లో కేంద్రం ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డ్ కూడా ఇచ్చింది.మానవ హక్కుల కోసం ఎంతో పోరాటం చేసిన మార్టిన్ లూథర్కు, ఒబామాకు కూడా గాంధీ ఆదర్శవంతంగా నిలిచాడు. 2000 సం॥ సెప్టెంబర్ 16వ తేదీన వాషింగ్టన్ డి.సి. దౌత్య కార్యాలయానికి ఎదురుగా ఏర్పరిచిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాజ్పేయి,బిల్ క్లింటన్‌తో కలిపి అవిష్కరించారు. తర్వాత కాలిఫోర్నియా, మసాచూట్స్, శాన్ఫ్రాన్సిస్కో, చికాగో, టెక్సాస్‌లలో కూడా గాంధీ విగ్రహాలు నెలకొల్పారు. 2012 లో ఫ్లోరిడాలో ఏర్పరచిన 7 అడుగుల గాంధీజీ కాంశ్య విగ్రహాన్ని అబ్దుల్ కలాంగారు ఆవిష్కరించారు. అమెరికాలో విగ్రహాలు నెలకొల్పడం అంత సులువు కాదు. పట్టుదల, కృషి, అంకిత భావం అన్నీకావాలి. అక్కడ విగ్రహాల సంస్కృతి చాలా తక్కువ, మనలాగా ఎక్కడ పడితే అక్కడ వీధి వీధుల్లోనూ విగ్రహాలు నెలకొల్పేందుకు అనుమతించరు.



మహాత్మాగాంధీ

రకరకాల అనుమతులు అవసరం అవుతాయి. నిర్వాహకులే నిర్మాణ వ్యయాన్ని భరించాలి. అలా ఎంతో శ్రమతో, అంకిత భావంతో పట్టుదలతో దాదాపు 5 ఏళ్ల కృషితో టెక్సాస్లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెలకొల్పింది గాంధీ ఫౌండేషన్ సంస్థ. ఈ సంస్థకు అధ్యక్షులు తోటకూర ప్రసాద్. నిలువెత్తుగాంధీ విగ్రహం స్థాపన వెనుక శ్రమ, వ్యధ కూడా దాగి వుంది. 2010లో ఒకానొక రోజు ప్రసాద్‌కు మహాత్మా గాంధీ విగ్రహాన్ని టెక్సాస్లో నెలకొల్పాలన్న ఆలోచనా భావం కల్గింది. ఇదే విషయాన్ని ఈయన ఇండియన్ అమెరికన్ కౌన్సిల్లో లేవనెత్తారు. ఈ ఆలోచనను కౌన్సిల్లో అందరూ బలపరిచారు. వెంటవెంటనే విగ్రహ స్థాపన కోసం ప్రసాద్ అధ్యక్షతన ఒకస్టీరింగ్ కమిటీ, ఫండ్ రైజింగ్ కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ విగ్రహ ప్రతిపాదనను ప్రసాద్ ఇర్వింగ్ సిటీ అధికార్ల ముందుకు తీసుకెళ్ళారు. విగ్రహాల సంస్కృతి ఇక్కడ లేదని, అనుమతులివ్వడం కుదరదని విచారం వ్యక్తం చేశారు. అసలు ఆయన పేరుతో నెలకొల్పిన పార్కులో ఆ జఫర్సన్ విగ్రహం కూడా మేము నెలకొల్పలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా గాంధీ విగ్రహాలు నెలకొల్పి వుంటే వాటి బైలాస్ కూడా చూపమన్నారు. పట్టువదలని ప్రసాద్ అతి కష్టం మీద అన్ని ప్రాంతాల్లో శోధించి అక్కడి బైలాస్ తెప్పించి ఇర్వింగ్ అధికార్లకు సమర్పించారు. చివరికి అతికష్టంపై అనుమతులివ్వడం జరిగింది. జఫర్సన్ పార్కులో విగ్రహం నెలకొల్పేందుకు తిరిగి పార్క్ అండ్ రిక్రియేషన్ బోర్డు అనుమతి కావాల్సి వచ్చింది. దానికి మరొక ఏడాది సమయం పట్టింది. బాలారిష్టాలన్నీ తొలగిపోయాయి. ఈ మహా సంకల్పానికి నిధుల సేకరణ అనేది మరో మహాయజ్ఞం. ఇందుకు తోటకూర ప్రసాద్‌తోపాటు,రావ్ కలవలతో కూడిన స్టీరింగ్ కమిటీ ఏర్పడింది. ఇక నిధుల వేటలో నిమగ్నమైపోయారు. మొట్టమొదటగా భారతదేశం నుండి వచ్చి పారిశ్రామిక వేత్తగా నిలదొక్కుకున్న బీహార్‌కు చెందిన రమేష్ భాటియా గడప తొక్కారు. విగ్రహ స్థాపన సంకల్పాన్ని వ్యక్తపరిచారు. భాటియా చెక్‌బుక్ తీసుకొన్నాడు. ప్రసాద్ ఎంత ఇస్తాడు అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. చెక్‌రాసేశాడు. అది పదివేల డాలర్లుగా ప్రసాద్‌కు తోచింది. మరొక సారి ఎన్ని సున్నాలో లెక్కించారు. తీరా చూస్తే అది పదివేలు కాదు లక్ష డాలర్లు. ఆనాటి మారక రేటు ప్రకారం మన భారత కరెన్సీ లెక్కన దాదాపు 80 లక్షల రూపాయలు. ప్రసాద్ ఆశ్చర్యానికి గురయ్యారు. నోటమాట రాలేదు. భాటియానే సంభాషణ కొనసాగిస్తూ ఇంకా ఏ అవసరమొచ్చినా నన్ను కలవండి అని చెప్పాడు. అలా నిధుల వేటలో శుభం ఎదురైంది. నిధులు సమకూరడం వేగం అందుకొంది. డా॥ చంద్ర, డా॥గీత, సరితా నవీన్‌లు తలో పాతిక వేలు డాలర్లు డొనేషన్ ఇచ్చారు. ఎందరెందరో మహానుభావులు తలో చెయ్యి వేశారు. విగ్రహాన్ని విజయవాడలో చెక్కించి తెప్పించారు. సముద్ర ప్రయాణం ద్వారా విగ్రహం నెల రోజులకు ఇర్వింగ్ సిటీకి చేరింది. 2010లో ఆరంభించిన ఈ మహాయజ్ఞం 2014లో ముగిసింది. అక్టోబర్ 2, 2014లో ఈ విగ్రహం అత్యంత వైభవంగా, ఆడంబరంగా ఆరంభించారు. ఈ విగ్రహం కూడా గాంధీ నిలబడినట్లుగా అద్భుతంగా ఉంది. ఈ విగ్రహ స్థాపనకు ప్రభుత్వం 18 ఎకరాల స్థలం కేటాయించింది. జాఫర్‌సన్ పార్క్‌లో అత్యంత సుందరంగా మన మహాత్ముడు దర్శనమిస్తుంటాడు. ఈ పార్క్ చుట్టు ప్రక్కల దాదాపు 80 శాతం భారతీయులే నివసిస్తున్నారు. భారత దేశం నుండి విదేశాలనుండి వచ్చే టూరిస్టు కూడా మహాత్ముడి విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు,శాసనసభ్యులు, మంత్రులు ఎవరు టెక్సాస్ వచ్చినా మహాత్ముడి విగ్రహాన్ని విధిగా సందర్శిస్తారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సందర్శించిన వారిలో ఉన్నారు. ●

# ప్రజావాక్కు



## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాలల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, ఆల్సర్ల్,కాలేయ వ్యాధులు సంభవించి మృత్యు వాతపడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారు ఇష్టానుసారంపదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరి బారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసీ వానిని సీజ్ చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## జీఓలో రిటైర్మెంట్ లేని వారికి రిటైర్మెంటా?

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌వ్యవస్థలో 2000 సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులకు తరగతులు బోధించుటకు కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులను ప్రవేశపెట్టి, పి.జి.లో 50 శాతం మార్కులున్నవారు అప్లై చేసుకోవచ్చునని, ఎం.ఫిల్.,పి.హెచ్.డి. ఉన్నవారికి, రిటైర్డ్‌పర్సన్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని నోటిఫికేషన్లో ఇచ్చి త్రీమెన్ కమిటీల ద్వారా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించియున్నారు. రిటైర్మెంట్‌కు ఇంత వయసుండాలని నియమం మాత్రం ఆ జి.ఓ.లో పేర్కొనలేదు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## ఉపాధి హామీని అవకాశంగా తీసుకోవాలి

తెలంగాణలో బీడు భూములు దాదాపు 5శాతం ఉన్నాయి. గాలిలో తేమ పెరిగిన నేపథ్యం లో వర్షం కూడా సమృద్ధిగా కురుస్తుంది కావున నీటి పారుదల వసతులు పెరగడం మూలంగా బీడుగా ఉన్న భూములు సాగులోకి తేవడంవల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం నుండి వచ్చేసాయం అందుతుంది.అందువల్ల సంపూర్ణ మాగానం తయారు అవుతుంది. దానికి ప్రధాన కారణం ఉపాధి హామీ అని గుర్తు పెట్టుకోవాలి. ఉపాధి హామీలో భూమి అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగాం

## భారీ వర్షాలతో జాగ్రత్త

హైదరాబాద్ నగరానికి వాతావరణశాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ నాలుగు రోజులు సాయంత్రం సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, రానున్న కాలంలో కూడా అడపాదపా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందించడానికి పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, హైడ్రా, విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు ఎవ్వరికి వాళ్లు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలి. వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. మీ వాహనాలు సరైన కండిషన్‌లో ఉన్నాయో లేదా సరిచూసుకోండి. వర్షం నీళ్ల నిలిచి ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి.

-డాక్టర్. వై. సంజీవ కుమార్, హైదరాబాద్

## జంప్ జిలానీలకు చెక్ ఎప్పుడు ?

ఇటీవల సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్ర శాసనసభాధ్యక్షునికి, మరో పార్టీలో చేరిన 10 మంది శాసన సభ్యుల విషయమై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడం ఒక చారిత్రాత్మక తీర్పు. ఇదిప్రజాస్వామ్యవ్యవస్థలో నైతిక ప్రమాణాలను కాపాడే దిశగా ఒక బలమైన అడుగు అయినప్పటికీ, ఈ తీర్పు ఒకపెద్ద ప్రశ్నను కూడా లేవనెత్తింది.ఎప్పటికప్పుడు జరుగుతున్న పార్టీ మార్పులను పూర్తిగా అరికట్టేలా బలమైన రాజ్యాంగ నిబంధన ఎందుకు ఉండకూడదు? ఎన్నికల్లో గెలిచిన వెంటనే లేదా పదవీకాలంలో మధ్యలో,చాలామంది ప్రజా ప్రతినిధులు తమ పార్టీలను విడిచి మరొక పార్టీలో చేరుతున్నా రు. ఇది ఓటర్ల నమ్మకాన్ని తుంచడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించే చర్య.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బాధ్యతలు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలోని హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు వేరు వేరు చేసి నియామకాలు చేయాలి. ఈ విధానం వలన పని విభజన జరుగుతుంది. ఎప్పటి కప్పుడు పనులు పూర్తి అవుతాయి. డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలి. ఇన్చార్జి బాధ్యతలు కూడా ఏర్పాటు చేయాలి. మూడవ ప్రిన్సిపాల్‌గా నియమించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

15-08Pg5exHMNWJQE.qxd:15-08Pg5exHMNWJQE.qxd 1/1/02 6:05 AM Page 1



# ప్రజాస్వామ్యం గెలిచింది

## టిడిపి అభ్యర్థుల ఘన విజయం..



### మంత్రులు సవిత, రాంప్రసాద్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత వాసు

**కడప కార్పొరేషన్ ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని.. టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని మంత్రులు సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం కడప హరిప్రియలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని ఆరోపించారు. పులివెందులలో మారెడ్డి లతారెడ్డి ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. అలాగే ఒంటిమిట్టలో కూడా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలవడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్రవీగుతున్నారని, కలలో కూడా జరగదన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్న కారణంగానే పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజలు టిడిపికి ఓటు వేశారని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని విమర్శించారు.
వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసి వైసిపిని ఓడిస్తారని జోష్యం చెప్పారు. వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు.

పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించానని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## విజన్ 2047 అమలుపై మంత్రి నారాయణ సమీక్ష

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 అమలు విధానం, మౌళిక సదుపాయాలు అంశాలపై రాష్ట్రమంత్రి నారాయణ గురువారం సాయంత్రం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడుతో సమీక్షించారు. ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఈ సమీక్ష నిర్వహించారు. తిరుమలలో పచ్చదనం పెంపు, టౌన్ప్లానింగ్ విధానం తదితర వాటిపై చర్చించారు. భక్తులకు దర్శనం విధానం, సౌకర్యాల మెరుగు వంటివాటిపై చర్చించారు.

## వరుస సెలవులతో తిరుమల కొండ కిటకిట

**తిరుమల,ఆగస్ట్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం-2 క్యూ కాంప్లెక్స్ లో 28కంపార్టుమెంట్లు భక్తులు చేరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి

## విశ్వేశ్వరరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం అనంతపురంలో పర్యటించారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహానికి ఆయన హాజరయ్యారు. ముందుగా హెలీప్యాడ్ వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు వైఎస్ జగన్కు ఘన స్వాగతం పలికాయి. అనంతరం రుద్రంపేట సర్కిల్ మీదుగా ఇంద్రప్రస్థ కళ్యాణ వేదిక దాకా వైఎస్ జగన్కు ప్రజలు నీరాజనాలు పలికారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కల్యాణ వేదికకు చేరుకున్న జగన్ నూతన వధూవరులు ప్రణయ్ రెడ్డి-సాయి రోహితలకు అభినందనలు తెలిపి వారిని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మె ల్యేలు, ప్రముఖులు, జిల్లా వైస్సార్సీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సిపిఎం నేతలు ఉన్నారు.

# శ్రీశైలంలోని పురూరవ వంశ నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్లో అక్రమాలు

### విచారణ జరిపించాలని సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసిన ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు



**హైదరాబాద్,ఆగస్టు 14 ప్రభాతవార్త:** శ్రీశైలంలోని పురూరవ వంశ (ముదిరాజ్ కోలి) న్యితాన్నదాన చారిటబుల్ ట్రస్టులో జరిగే అక్రమాలపై విచారణ జరిపించాలని ట్రస్టు అద్యక్ష,కార్యదర్శులు కాశిబోయిన పూర్ణచంద్రరావు,మాచినేని ప్రకాశ్ ముదిరాజ్లు ఏపి సిఎం చంద్రబాబునాయడుకుకి విజ్ఞప్తి చేశారు.గురువారం వారు ఈ మేరకు సిఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు.శ్రీశైలంలో 8 కులాలకు సత్రాల కోసం ముదిరాజ్ల విజ్ఞప్తి మేరకు 65 సెంట్లు కేటాయించినట్లు తెలిపారు.1992లో కాశిబోయిన జానకి రామయ్య ముదిరాజ్ చారిటబుల్ ట్రస్టు కమిటీ అధ్యక్షుడిని ఉన్న ఆయన 2013 చనిపోయారని తెలిపారు.ఆయన మరణాంతరం అతని కుమారుడు పూర్ణచంద్రరావును అద్యక్షునిగా,ఉపాధ్యక్షునిగా వెంకటాచలం, ప్రకాశ్ను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.ఈ నేపథ్యంలో పులివెందుల నివాసి బెస్తసామాజికి కులానికి చెందిన గువ్వల గంగాధరం 2008లో సదరు సత్రానికి వచ్చి తప్పుడు కులదృవీకరణ పత్రం సమర్పించి అన్నదాన సత్రానికి రూ.1.60 వేలు ఇచ్చి అన్ని సౌకర్యాలు పొందాడని తెలిపారు. ఇదే విధంగా అదే బెస్తకులానికి చెందిన మరో వ్యక్తి కొద్దిమంది రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వారి సహకారంతో సదరు సత్రంలో ముదిరాజ్ భక్తులకు రూమ్లు ఇవ్వకుండా,అన్నదానం చేయకుండా ట్రస్టుకు చెందిన రూమ్లను అద్దెకు ఇస్తూ రూ.500 నుంచి 2 వేల వరకు అద్దెకు ఇస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.అంతే కాకుండా ముదిరాజ్ భక్తులపై బైండోవర్ కసులు పెట్టి దైవదర్శనానికి వచ్చి ట్రస్టులో ఉండే ముదిరాజ్ భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.అంతే కాకుండా సత్రానికి చెందిన డాక్యుమెంట్లను ఫోర్జరి చేశారని ఇదే అంశంపై పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా డిఎస్పి విచారణ నిర్వహించి వారిపై క్రిమినల్ కేసులు కూడా మనోదు చేసినట్లు తెలిపారు.ఇదే అంశంపై విద్యాశాఖ మంత్రి లోకేష్తో పాటు దేవదాయశాఖ మంత్రికి,ఇతర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ అశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కబ్జాదారుల నుంచి సత్రానికి విముక్తి కలిగించి ముదిరాజ్భక్తులకు న్యాయం చేయాల్సిందిగా సిఎం చంద్రబాబునాయుడికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.సిఎంను కలిసివారిలో ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు మదిరాజ్,మేకల లక్ష్మయ్య,ఎల్లబోయిన మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వేలో ఘనంగా తిరంగా ర్యాలీ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాత వార్త** దేశసమగ్రత కు,సౌభ్రాతృత్వానికి త్రివర్ణపతాకం స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగా బైక్ ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ జివి గోపాల్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. తిరంగ బైక్ ర్యాలీ స్థానిక డిఆర్ఎం కార్యాలయం నుంచి పట్టణపుర వీధుల మీదుగా రైల్వే స్టేషన్ భవనం వరకు తిరంగ బైక్ ర్యాలీని ఆనందోత్సహాలతో సాగింది. గాంధీచౌక్ వద్ద జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ త్రివర్ణ పతాకం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో డిఎస్సి ఆకాష్ కుమార్, జైశ్వాల్, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, మనోజ్, శ్రీనివాస్, మంగాచార్యులతో పాటు పలువురు ఉన్నతాధికారులు, పట్టణ సిఐలు మనోహర్, మస్తాన్వలి, ఆర్పిఎఫ్సిఐ వసంతరావు ఎస్ఐలు అనిల్ కుమార్,ఎం వీరేష్,సెక్యూరిటీ,పర్సనల్ తదితర విభాగాలకు చెందిన రైల్వే అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఆర్ఎం సిఎస్ గుప్తా

## సోలార్ విద్యుత్ షాక్కు యువకుడు మృతి

**సత్యవేడు, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని మదనంబేడు గ్రామంలో సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు శ్రీరామ్ షణ్ముగం(32) మృతి చెందాడు. ఈ ప్రమాద సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా....తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడులో నివసిస్తున్న నాధముని కుమారుడు శ్రీరామ్ షణ్ముగం సాగులో ఉన్న పంటకు నీరు పారేందుకు పొలాల వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లారు. ఈ నేపథ్యంలో నీటి పంపింగ్ కోసం సోలార్ని ఆన్ చేయడానికి దగ్గరకు వెళ్ళగానే అనుకోకుండా సోలార్ పెన్సింగ్పై పడ్డాడు. దీంతో సోలార్ పెన్సింగ్లో చిక్కుకుని సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు షణ్ముగం మృతి చెందాడు. ఈ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో షణ్ముగం మృత్యువాత పడ్డాడు. కాగా 3,4 గంటలు గడిచినా పొలాల వద్దకు వెళ్లిన షణ్ముగం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు. సోలార్ పెన్సింగ్పై పడి ఉన్న షణ్ముగంను గుర్తించారు. మృతి చెందిన షణ్ముగంకు ఒక కుమారుడు ఉన్నట్టు బంధువులు తెలిపారు.



సోలార్ విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన శ్రీరామ్ షణ్ముగం(ఫైల్ఫోటో)

## 18న ఆన్లైన్లో నవంబర్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

### -21న వర్చువల్ సేవా టిక్కెట్లు
### -23న అంగప్రదక్షణ టోకెన్లు

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న నవంబర్నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్లైన్విధానంలో భక్తులు నేరుగా బుక్చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్లైన్లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల నుండి నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మద్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీమధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు. 25వతేదీ ఎస్ఇడి ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా ఆన్లైన్లో విడుదలవుతుంది. గదుల కోటాను 25న మధ్యాహ్నం విడుదలవుతుంది.

## తమిళనాడు భక్తుల కారులో చోరీ

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చిన తమిళనాడు భక్తులు పార్కుచేసిన కారులో చోరీజరిగింది. భక్తులు కారును నారాయణగిరి కారుపార్కింగ్లో నిలిపివేసి బుధవారం రాత్రి ఎస్ఇడి దర్శనానికి వెళ్ళారు. భక్తులు తిరిగి వచ్చేలోపు కారు అద్దాలు పగలగొట్టిన దుండగులు అందులోని 40గ్రాముల బంగారాన్ని చోరీ చేసుకెళ్ళారు. భక్తులు వచ్చేలోపు ఈ దొంగతనం జరగడంతో క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మళ్ళీ తిరుమలలో దొంగలు హాల్చల్చేసి అందినకాడికి దొంగతనం చేసుకెళుతున్నారు.

## దసరాకు 10 రోజుల ముందుగా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి

### దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకు పదిరోజుల ముందుగానే ఇపుడు నిర్మాణంలో వున్న భవనాల్లో తాత్కాలిక వసతులను సిద్ధం చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ ఆదేశించారు. గురువారం ఇఓ వికె శీనా నాయక్తో కలిసి ఆయన నిర్మాణంలో వున్న లడ్డూపోటు, అన్నదాన భవనం, ఎలివేటెడ్ క్యూకాంప్లెక్స్, నూతన బిటిరోడ్డు, మరమ్మత్తులు నిర్వహిస్తున్న ఘాట్రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బంధీగా ముందుగానే పూర్తి చేయాలన్నారు. శివాలయం మెట్ల నుండి కనకదుర్గానగర్ ప్రవేశ ద్వారం వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణం, ప్రస్తుతం వున్న ఘాట్రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈఓ వివరిస్తూ దసరా ఏర్పాట్లను ఒక పథకం ప్రకారం భక్తుల కావాల్సిన ఏర్పాట్లన్నింటిని సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సుమారుగా 1లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, మూల నక్షత్రం రోజున 1.5 లక్షల మంది వస్తారని అంచనాతో ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఇంజనీర్లుపాల్గొన్నారు.



కృష్ణానదికి పూజలు నిర్వహిస్తున్న ఇఓ

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరిలో అదనంగా మరో 12 స్కానర్లు

### - వివిధ భాషల్లో సైన్, సూచిక బోర్డులు



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరి తనిఖీ కేంద్రంలో అదనంగా మరో 12 స్కానర్లు ఏర్పాటు చేయాలని టిటిడి ఇఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని భాషల్లో అర్థమయ్యేలా ఏ దారి ఎటు వెళుతుంది, ఆలయానికి ఎలా చేరుకోవాలి, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను సూచించే సైన్ బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, అలిపిరిలో వాహనాలు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి(వర్చువల్గా), సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, విఎస్ఓలు ఎస్టీవిరామ్కుమార్, సదాలక్ష్మితో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలో సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, విచ్చేసే భక్తులకు భద్రత, సౌకర్యాల కల్పన పటిష్టంగా ఉండాలన్నారు. టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి బ్రహ్మోత్సవాల్లో టిటిడి విజిలెన్స్ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనసేవలు వీక్షణ, గ్యాలరీల్లో సౌకర్యాలు, భద్రత, ట్రాఫిక్కు అసౌకర్యం లేకుండా పార్కింగ్ స్థలాలు ఎంపికచేయాలన్నారు. అన్నీ ముందస్తుగా పరిశీలించాలని అధికారులకు నిర్ధేశం చేశారు.

## 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి. పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఓ జె.శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. గతనెల 19వతేదీ నుండి ఈనెల 20వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు.

నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,
నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలా చరిస్తున్నారు. 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ జరగనుంది.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్రెడ్డి తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం జస్టిస్ సుదర్శన్రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విఐపి బ్రేక్లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావం ఉండేలా టిటిడి చక్కటి ఏర్పాట్లు చేయడం సంతోషం వ్యక్తం చేశారు.

## గోవిందుని సన్నిధిలో రేపు గోకులాష్టమి ఆస్థానం

### - ఎల్లుండి ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాత వార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు,ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. 16వతేదీ శనివారం (రేపు)శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి,శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు. - ఎల్లుండి ఉట్లోత్సవం: గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 17వతేదీ ఆదివారం మధ్యాహ్నం నుండి ఆలయ మాఢవీధుల్లో ఏర్పాటుచేసిన ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## 'పరమ్సుందరి' చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నాం

### - శ్రీవారి ఆశీస్సులందుకున్న జాన్వీకపూర్

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్నటులు జాన్వీకపూర్,సిద్ధార్థ్ నటించిన ""పరమ్సుందరి"చిత్రం విజయవంతం కావాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు జాన్వీ తెలిపారు. ఈనెల 29న ఆ చిత్రం విడుదలకానుందన్నారు. వీరివురూ గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి వెళ్ళారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జాన్వీకపూర్ అందమైన తెలుగుయువతిలా సాంప్రదాయదస్తులు ధరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన జాన్వీకపూర్, సిద్ధార్థ్ను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.



# మాజీ సిఎం జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి ఆనం



**నెల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మొన్న పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే, ప్రజలు జగన్ ను ఎలా అడ్డుకట్ట వేశారో అర్థం అవుతుంది. ప్రతిపక్షం హోదా లేని నాయకుడు జగన్. భారత రాజ్యాంగం యొక్క విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో ఏంటో కూటమి ప్రభుత్వంకు వచ్చిన రిజల్ట్ చూస్తే తెలుస్తుంది. జగన్ ఇష్టారాజ్యంగా మాట్లాడటం చూస్తే ఆయన మానసిక స్థితి పై బాధ వేస్తుంది. పట్టుమని 11 సీట్లు ఇచ్చిన జగన్ అండ్ కో టీం లో మార్పు లేదు. వాక్ స్వాతంత్రం ఉంది అని ఎలా బడితే అలా మాట్లాడితే సహించేది లేదు. ఎన్నికల కమీషన్ దగ్గర నుండి చిన్న స్థాయి పోలింగ్ అధికారిణి కూడా నిన్న దుమ్మెత్తి పోసిన జగన్. .నేడు రిజల్ట్ చూస్తే ఆ బాధ ఇంకా ఎక్కువ ఉంది. జగన్ ముఖ్యమంత్రిపై వాడిన పదజాలం సభ్య సమాజం సహించదు. రాజకీయాలతో పదవి, వయసు గెలుపు ఓటమితో పోల్చడం అనేది రాజ్యాంగంలోనే లేదు. ప్రజలు సుపరిపాలన కోరిన అన్ని రోజులు పరిపాలన దక్షిత కలిగిన నాయకులు సేవ చేస్తూనే ఉంటారు. ఒంటిమిట్ట, పులివెందుల జరిగిన ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమి మార్చవు. కానీ ప్రజాస్వామ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలు గతంలో మీరు ఓటర్లను పోలింగ్ స్టేషన్‌లకు కూడా రానీయకుండా ఎన్నికలు జరిపిన తీరు సిగ్గుచేటు. గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం. చిన్న పెద్ద కూడా తెలియకుండా నీ తండ్రి సామానులు, అలాంటి వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్లు, కృష్ణ, రామ అనే పేరు కూడా పలకడం నీకు ఇష్టం లేదు. ఆ పేర్లు పలకడం కూడా ఇష్టపడని కుటుంబం మీది. పులివెందులలో ఒక మహిళ, నీకు నీ పార్టీకి డిపాసిట్‌లు కూడా గల్లంతు అయ్యేలా చేసింది. ఏమి ఎన్నికలు నీ కనసున్నల్లో జరగాలని కోరుకుంటున్నావా. గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపేఈ ఎన్నికలు ఎలా జరిగాయో గుర్తు తెచ్చుకో. నామినేషనల్ కూడా వేయకుండా చేసి అబ్యర్థులను కిడ్నాప్ చేసిన ఘనత మీది.11 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అంటే ప్రజాస్వామ్యంకు మా ప్రభుత్వం ఎంత విలువ ఇస్తుందో తెలుసుకోండి. మాట మర్యాదలో తేడా వస్తే.. జగన్ అయినా ఒకటే, అవినాష్ రెడ్డి అయినా ఒకటే. జాగ్రత్త. సుపరిపాలనలో గడపగడపకు వెళ్లే 1.20 లక్షల మంది ఇంటికి వెళ్లి గడప తట్టి అడిగాము. మా పాలన గురించి పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా చివరికి నీకు ఓటు వేసిన వాళ్ళు కూడా మాకే మద్దతు తెలుపుతున్నారు. ప్రతి పక్షం హోదా కూడా లేని నువ్వా చంద్రబాబు గురించి మాట్లాడేది. ముఖ్యమంత్రి కంటే ఎక్కువ సెక్యూరిటీ నీకు ఇస్తున్నాము. నీకు సెక్యూరిటీ ఇచ్చే పోలీసులు పైనే ఏదో ఏదో మాట్లాడుతున్నావు. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్ని దుర్మార్గాలు చూశారో పులివెందుల ప్రజలు.. జగన్ అరాచకాలు చూసి టీడీపీ అభ్యర్థి ని గెలిపించారు. నువ్వు ఎలానో అసెంబ్లీకి రావు, వాళ్ళని పంపవు ఎందుకు ఆ మాత్రండానికి పదవులు, రాజీనామా చేయించు మేము గెలుస్తాం. అభివృద్ధి చేస్తాంః సూపర్ సిక్స్ పథకాలు గడపగడపకి అందిస్తున్నాము. షర్మిలను అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఎదిగి ఆమెను పక్కకు నెట్టిన ఘనుడివి నువ్వు. తల్లిని, చెల్లిని మర్యాద ఇవ్వడం చేత కానీ వాడిని నువ్వు. ఒంటిమిట్టపోతే ఒంటరిగా మిగిలిపోతావన్నారు.



# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లకు ఇపిఎంఎసి: సిఎం చంద్రబాబు

**- విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గించేలా కొత్త విధానం**

**- ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టంపై సమీక్ష**

**- పిఎం సూర్యఘర్ అమలులో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు**

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చేసినప్పుడే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై సీఎం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఈపీఎంఎస్ విధానం సమర్థంగా పనిచేస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు గణనీయంగా ఆదా చేయగలుగుతాయని తెలిపారు. ఇంట్రా డే, బ్లాక్ వైజ్ కొనుగోళ్ల ద్వారా డిస్కంలకు నిధులు ఆదా అవుతాయని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఏఐ ఆధారిత డిమాండ్ ఫోర్‌క్యాస్టింగ్, కెపాసిటీ ప్లానింగ్ టూల్స్‌ను ఉపయోగించి ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని వేర్వేరు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రణాళికలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ కొనుగోళ్లు, వచ్చే ఏడాది అవసరాల అంచనాలను విశ్లేషించి, మార్కెట్ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు.
ఈపీఎంఎస్ ద్వారా డిస్కంలు చేసే కొనుగోలు వ్యయంలో భారీగా ఆదా చేసే అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ లాంటి అధునాతన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా డిమాండ్ ఫోర్‌కాస్టింగ్, యూనిట్ కమ్మిట్‌మెంట్, ధరల ఫోర్‌కాస్టింగ్, మార్కెట్ విశ్లేషణ, బిడ్ నిర్వహణ వంటి కీలక అంశాలలో ఈపీఎంఎస్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ అత్యంత కీలకంగా మారుతుందని... సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిగులు విద్యుత్ నిల్వ సమస్యను పరిష్కరించడానికి బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలకమని, మార్కెట్ కొనుగోళ్లతో పోలిస్తే బ్యాటరీ స్టోరేజ్ కు ఎంత వ్యయం అవుతుందో పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.705 కోట్ల మిగులు సాధించినట్టు అధికారులు వివరించారు. విశాఖలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ద్వారా పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమఅకాడెమియా అనుసంధానం ద్వారా వినూత్నమైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. డ్రోన్ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మానిటరింగ్, ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## మద్యం స్కాం, అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు - మాణికం ఠాగూర్

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం జగన్ కాంగ్రెస్‌పై విమర్శలు చేయుడం వింతగా ఉందని వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్‌పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ విమర్శలు చేశారు. జగన్ చంద్రబాబు తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రాహుల్‌గాంధీతో టచ్‌లో ఉన్నారని జగన్ విమర్శించడం హస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం ఆదేశాలతో ఎన్నికల సంఘం ఓట్లు తొలిగించడంపై విజయవాడలో కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది.ఈ సందర్భంగా మాణికం ఠాగూర్ మీడియాతో మాట్లాడుతూ 'మోదీ,అమిత్ షా ఓట్ల చోరీ ఆపరేషన్ చేపట్టారు.ఈసీలు,రాజీవ్‌కుమార్,జ్ఞానేశ్వర్‌ను మోదీ,అమిత్ షా ఎంచుకున్నారు. వైఎస్ జగన్ ఈ విషయాలను మర్చిపోయారు. జగన్‌ను చివరిసారిగా అమిత్‌షా ఎప్పుడు ప్రశ్నించారు?మద్యం స్కాం,అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు. అమిత్‌షాతో మాత్రమే జగన్ హాట్‌లైన్ అలవాటు చేసుకున్నారు. రాహుల్ గాంధీ పేద ప్రజలతో హాట్‌లైన్ కలిగి ఉన్నారు. ఏపీ జుమ్లాల గురించి ప్రస్తావించే ధైర్యం షర్మిలకు మాత్రమే ఉంది. జుమ్లాలకు భయపడి జగన్ దూరంగా ఉంటారు. సొంత ప్రయోజనాల కోసం మమ్మల్ని నిందిస్తున్నారు'ఠాగూర్ అన్నారు.

## సచివాలయంలో మెప్మాజూట్ బ్యాగ్స్‌స్టాల్స్‌ప్రారంభం

**పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్**

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్స్ సా నంలో జూట్ బ్యాగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జూట్ బ్యాగ్స్‌స్టాల్స్ ను ..రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా ఏపి సెక్రటేరియట్ తీర్చి దిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఈ జూట్ బ్యాగ్స్ ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జూన్ 5కల్లా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు నాంది పలుకుతూ తొలుత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణ అమల్లో భాగంగా తొలుత రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ బాటిళ్ళు,ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు,స్టిక్కర్లు,సాచెట్లు మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మకం, పంపిణీ,వాడకంపై తక్షణ నిషేధాన్ని అమలు చేయడం జరుగు తుందన్నారు. వీటి స్థానంలో పునర్వి నియోగ,బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సచివాలయంలో అన్ని బ్లాకుల్లో తాగునీరు అందుబాటులోఉండే విధంగా ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,సచివాలయ ఉద్యోగులకు పునర్వినియోగించదగిన స్టైయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాని విజయవంతం చేసేందుకు సచివాలయ ఉద్యోగులు,సందర్శకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## సబ్బవరంలో గృహిణి ని హత్యచేసి కాల్చేసిన దుండగులు

**అనకాపల్లి, ఆగస్ట్ 14, ప్రభాత వార్త :** అనకాపల్లి జిల్లా సబ్బవరంలో దారుణం చోటు చేసుకుంది. సబ్బవరం మండలం బంజరి వద్ద గుర్తు తెలియని గర్భవతిని హత్య చేసి కాల్చివడేసిన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి జిల్లా!!!ఎస్పీ తుహిన్ సిన్హా!!!పరిశీలించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తనిఖీలు చేశారు. హతురాలి వయసు 32!!35 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు!!!చెబుతున్నారు. కాళ్ళ చేతులు కట్టేసి!! పీక నులిమి చంపేసిన ఆనవాళ్లు!!!కనిపిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు!!!పరిశీలించి పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంత దారుణానికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. కాగా సంచలనం రేకెత్తించిన ఈ హత్య కేసును చే దించేందుకు పోలీసు బృందాలు తీవ్రంగా అన్వేష చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ అనకాపల్లి ఎస్ఐ నమోదు కాని కేసుకు లంచం

**డిమాండ్ అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాత వార్త :** సహజంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి లంచం డిమాండ్ చేస్తుంటారు. కానీ అసలు కేసు నమోదు లేకుండా లంచం డిమాండ్ చేయడం అనకాపల్లి పోలీసుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. గత కొంత కాలంగా అనకాపల్లి పట్టణ పోలీసులపై అనేక ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ ఎస్ఐ దాసరి ఈశ్వరరావు 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోవడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెందుర్తికి చెందిన బంగారం వ్యాపారి ఎస్ అప్పారావుకు అనకాపల్లిలో ఒక దుకాణం ఉంది. దానిని ఆయన గత మే నెలలో శస్తి మండల్ అనే వ్యక్తికి రూ. 2లక్షలు అడ్వాన్సు తీసుకుని అద్దెకు ఇచ్చారు. అయితే శస్తి ఒక దొంగ అనే విషయం తెలియదు. ఈ దుకాణం పక్కనే ఒక బంగారం షాపు ఉంది. ముందస్తు ప్రణాళిక తోనే ఈ షాపును అద్దెకు తీసుకున్నారనే విషయం ఇపుడు బయట పడింది. గత నెల 16వ తేదీన షాపు అద్దెకు తీసుకున్న మండల్ తన దుఖానం పక్కన ఉన్న బంగారం దుకాణానికి కన్నం వేసేందుకు ప్రయత్నించాడు. గత కొద్దిరోజులుగా తన షాపు నుంచి రంధ్రం తవ్వి దొంగతనం కు స్కెచ్ వేసాడు. అయితే అది బయట పడడంతో మండల్ పరారైపోయాడు. అయితే తన షాపులో దొంగతనం యత్నానికి ఎవరో యత్నించారని సదరు బంగారు షాపు వర్తకుడు పోలీసులకు నోటి మాటగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు తీసుకున్న పోలీసులు స్వతంత్ర్య దర్యాప్తు మొదలుపెట్టారు. ఒక దొంగకు దుకాణం అద్దెకు ఇవ్వడమేంటంటూ అప్పారావు ను స్టేషన్ కు పిలిపించుకుని విచారణ చేపట్టారు. ఆయన షాప్ కి పోలీసులు తాళం వేసేశారు. మండల్ ఇచ్చిన అడ్వాన్స్ రూ.2లక్షలు ఇవ్వాలంటూ బేరం మొదలు పెట్టేసారు. ఇందులో నేను చేసిన తప్పిదం ఏమిటని అప్పారావు ప్రాదేయపడిన ఫలితం లేకపోయింది. గంటల కొద్దీ స్టేషన్ లో పోలీసులు కూర్చోబెట్టడంతో అప్పారావు విసుగు చెందాడు. దీంతో తనకు తెలిసిన ఒక న్యాయవాది ద్వారా ఈ నెల 2న ఎస్ఐ ఇంటికి వెళ్లి మరీ అప్పారావు అభ్యర్థించాడు. తనకు లక్ష లంచం ఇస్తే దుకాణం తెరిచేందుకు అనుమతి, తాళాలు ఇవ్వడంతో పాటు ఈ చోరీ యత్నం కేసులో అప్పారావు ప్రమేయం లేదంటూ చేస్తానని ఎస్ఐ ఈశ్వరరావు స్పష్టం చేసినట్లు తెలిసింది. లాయర్ మధ్యవర్తిత్వం వలన ఆ మొత్తాన్ని రూ.50వేలకు ఎస్ఐ ఈశ్వరరావు కుదించారు.

### గిరి బలిజ గా దొమ్మర పేరు మార్పు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిసి జాబితాలోని దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బిసి సంక్షేమ శాఖ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ తాజాగా గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. 1970లో ఇచ్చిన ఉత్తర్వుల్లో బిసి జాబితాలోని కేటగిరి ఏ లో ఉన్న దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా సవరణ చేశారు. దొమ్మర అనే పదాన్ని దుర్భాషలాడేందుకు ఉపయోగిస్తున్న కారణంగా ఆ వర్గానికి చెందిన వ్యక్తుల మనోభావాలు దెబ్బతింటున్నట్లు, ఆత్మగౌరవాన్ని దిగజార్చే విధంగా ఉన్నట్లు ఆ వర్గానికి చెందిన కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో, ఈ అంశాన్ని పరిశీలించి పేరులో మార్పు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి నాదెండ్ల

**తెనాలి ఆగస్ట్ 14 (ప్రభాతవార్త):** భారీ వర్షాల కారణంగా, ముంపునకు గురైన ప్రాంతాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పర్యటించారు. నీట మునిగిపోయిన పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడిన అనంతరం అక్కడే అధికారులకి దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గం లోని కొల్లిపర మండలంలోని కరకట్ట సమీప లంక గ్రామాలకు చేరుకొని అక్కడ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం అత్తోట,ఐతానగర్ సమీప గోలిడొంక ప్రాంతాల్లో నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులతో మాట్లాడుతూ,కృష్ణానది పరివాహక ప్రాంతాలు,లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదిలో చేపలు పట్టడం,ఈతకు వెళ్ళటం, నదిలో ప్రయాణం వంటివి చేయవద్దన్నారు.అత్యవసర సహాయం కోసం 1070,112,18004250101 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.సబ్ కలెక్టర్ సంజనా సిన్హా,కొల్లిపర తహసీల్దార్ సిద్ధార్థను వరద సహాయక చర్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రయాణికుల, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం రైల్వే జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార** రైలు ప్రయాణికుల భద్రతా, రక్షణ,మౌలిక సదూపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంతృప్తికరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే అభివృద్ధి పయనంలో నడుస్తోందని చెబుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జూలై మధ్య రూ.6,960కోట్ల స్థూల ఆదాయాన్ని తమ జోన్ అర్జించిందన్నారు. 49మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా రూ.4601కోట్ల ఆదాయం అర్జించడంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దూర ప్రాంతాలకు 96మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1.990కోట్ల ఆదాయాన్ని అర్జించామన్నారు. ఇప్పటివరకు 283కి.మీల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, 364కి.మీల సెక్షనల్ వేగాన్ని 130కి.మీలు పెంచామన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు

**- సుపరిపాలనకు సంఘీభావంగా రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**0కోవూరు (నెల్లూరు), ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలుపుతూ కోవూరు నియోజకవర్గ రైతులు చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, వరికి గిట్టుబాటు ధర తదితర ప్రభుత్వ రైతు సంక్షేమ విధానాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వందలాదిగా రైతులు తరలివచ్చి కొడవలూరు నుంచి రాజుపాలెం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. రైతులు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో అస్తవ్యస్తమైన సాగునీటి కాలువల వల్ల ఆయకట్టు చివరి భూములకు నీటిపారుదల కష్టతరంగా మారిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సాగునీటి కాలువలు బాగా లేవని రైతుల నుంచి ఫిర్యాదు రాగానే ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకుంటే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగు కాలువల్లో పూడిక తీసి రైతులను ఆదుకున్నామన్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు దక్కడమే గగనమైన పరిస్థితుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనడమే కాకుండా 24 గంటల్లో రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల ముందు చేసిన అన్నదాత సుఖీభవ హామీ అమలుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు ముందుచూపు కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్ని జలకళతో కళ కళ లాడుతున్నాయన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తూ వ్యవసారంగాన్ని చంద్రబాబునాయుడు లాభసాటిగా మార్చారన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సాగునీటి సంఘాలను పునరుద్ధరించే పునరుద్ధరించడంతో పాటు రైతులకు సబ్సిడీ ధరపై స్ప్రేయర్లు, స్పింక్లర్లు డ్రోన్లు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ లోని దాదాపు అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని కోవూరులో ఈరోజు జరిగిన జాబ్ మేళా గురించి ప్రస్తావించారు.
రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా బడ్జెట్లో 42 వేల 340 కోట్ల రూపాయలు కేటాయించి తాను రైతు పక్షపాతినని చంద్రబాబు చాటుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, విడవలూరు టిడిపి అధ్యక్షులు పాల్గొన్నారు.

# దమ్ముంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్!

**- పార్టీ అనుమతులతో ఇద్దరం బరిలోకి దిగుదాం..**

**- అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఫైర్**



**అనంతపురం, ఆగస్ట 14 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌పై అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీని భ్రష్టు పట్టించావని, పార్టీ కార్యకర్తలను ఫోన్లు చేసి బెదిరించాడని, నాపై అసత్య ప్రచారం చేస్తావా అంటూ టిడిపి నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గురువారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిపై వివిధ ఆరోపణలు చేశారు. సొసైటీ ఆస్తులను కాజేశారని, తాళిబొట్లు తెంచారని, అనంతపురం నగరంలో తనకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడని తదితర ఆరోపణలు తీవ్ర స్థాయిలో చేశాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కూడా తనదైన శైలిలో స్పందించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాగే వ్యవహరిస్తే, అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే నేను కూడా తగిన రీతిలో స్పందించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పార్టీని భ్రష్టు పట్టించాడని, అనంతపురం ఎమ్మెల్యే వ్యవహార శైలి వల్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో చెడ్డపేరు వస్తోందని, ఆయన ఆరోపించారు. టిడిపి నాయకుడు రహంతుల్లా మరణానికి కారణం నేనంటావా..ఎందరో తాళి బొట్లు తెంచానంటావా..సొసైటీ స్థలాలను ఆక్రమించావంటావా, ఏం మాట్లాడుతున్నావంటూ ప్రభాకర్‌చౌదరి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

## ఇబ్రహీంపట్నం ఎపిహెచ్ఎంఇఎల్‌ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్(ఏపీహెచ్ఎంఇఎల్ )ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపీహెచ్ఎంఇఎల్‌ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపీహెచ్ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు.

# రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి 779.74 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధిపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారించారు. వాటిని అభివృద్ధి చేయ డమే కాకుండా తద్వారా ఒకవైపు భక్తుల సంఖ్యను పెంచడంతో పాటు టూరి జంను అభివృద్ధి చేయడం ద్వారా కూడా ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధికి మొత్తం రూ.779.54 కోట్లను వ్యయం చేయనున్నారు. వీటిలో సుమారు రూ.200 కోట్లను 9 ప్రముఖ ఆలయాలపై వెచ్చించనుండగా మరో రూ.579.74 కోట్లను రాష్ట్రంలోని 502 చిన్న దేవాయలకు వెచ్చించ నున్నారు. వీటి ద్వారా ఆలయాల అభివృద్ధికి నిధులివ్వ డమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలు పెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభు త్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.సిజిఎఫ్, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించ నున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు..తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజ నేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్‌లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం, కీసరగుట్ట రామ లింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది. దేవాదాయ భూముల పరిరక్షణ.. దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.హైదరాబాద్ లోని బొగ్గులకుంట ఎండోమెంట్ కార్యాలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభి



# భారత నావికా దళానికి చేరిన యుద్ధ నౌక "ఇక్షక్"

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 14, ప్రభాతవార్త

భారత నౌకాదళంలో మరో బలమైన యుద్ధ నౌక గురువారం వచ్చి చేరింది. ఈ నౌక ప్రత్యేకతలను నేవీ ఉన్నతాధికారులు వివరించారు. యార్డ్ 3027 డెలివరీ (ఇక్షక్) నాలుగు సర్వే వెసెల్ (పెద్ద) నౌకలలో మూడవదని తెలిపారు. భారత నావికాదళం వార్‌షిప్ డిజైన్ బ్యూరో నడిపే 102వ నౌక, కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో నిర్మించ బడింది. వార్‌షిప్ ఓవర్‌సీయింగ్ టీమ్ (కోల్‌కతా) పర్యవేక్షణ లో ఇక్షక్ (యార్డ్ 3027) ఆగస్టు 14న భారత నావికాదళానికి అధికారికంగా అందజేయబడింది. ఈ తరగతికి చెందిన మొదటి నౌక ఐఎన్ఎస్ సంధాయక్ ఫిబ్రవరి 03, 24న మరియు రెం డవ నౌక ఐఎన్నిఎస్ ర్దేశక్ డిసెంబర్ 18, 24న కమిషన్ చేయబడింది. నాలుగు సర్వే వెసెల్ (పెద్ద) 8వ పేజీలో

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ జి.శ్యాంబాబు



విశాఖపట్నం, ఆగస్టు 14 ప్రభాతవార్త

గాలివానల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ జి శ్యాంబాబు తెలిపారు. వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలు, సపోర్ట్ వైర్లు పట్టుకోకూడదని, ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్‌కు ఇంటిలో ఉపయో గించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్ పైపు ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఇల్లు ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పు డు దగ్గరలో విద్యుత్తు లైన్లో విద్యుత్ స్తంభాలు ఉంటే విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసి నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. ఫ్లెక్సీలు అమర్చినప్పుడు దగ్గరలో ఎటువంటి 8వ పేజీలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

# సర్వం సిద్ధం




పతకావిష్కరణ చేయనున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ - పోలీస్ పరేడ్ మైదానంలో ఉదయం 9గం.ల నుంచి ప్రారంభం కానున్న వేడుకలు-వివిధ పథకాల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్న మంత్రి

8లో

# నిత్య అన్న ప్రసాదం పథకానికి 36 ఏళ్లు పూర్తి



## 37 వసంతంలోకి.. ప్రత్యేకమైన మెనూ ఏర్పాటు చేసిన అధికారులు

8లో

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అనకాపల్లి ఎస్ఐ ఈశ్వరరావు



## నమోదు కాని కేసుకు లంచం డిమాండ్

అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త

సహజంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి లంచం డిమాండ్ చేస్తుంటారు. కానీ అసలు కేసు నమోదు లేకుండా లంచం డిమాండ్ చేయడం అనకాపల్లి పోలీసుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. గత కొంత కాలంగా అనకాపల్లి పట్టణ పోలీసులపై అనేక ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ ఎస్ఐ దాసరి ఈశ్వరరావు 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోవడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెందుర్తికి చెందిన బంగారం వ్యాపారి ఎస్ అప్పారావుకు అనకాపల్లిలో ఒక దుకాణం ఉంది. దానిని ఆయన గత మే నెలలో శస్తి మండల్ అనే వ్యక్తికి రూ. 2లక్షలు అడ్వాన్సు తీసుకుని అద్దెకు ఇచ్చారు. అయితే శస్తి ఒక దొంగ అనే విషయం తెలియదు. ఈ దుకాణం పక్కనే ఒక బంగారం షాపు ఉంది. ముందస్తు ప్రణాళిక తోనే ఈ షాపును అద్దెకు తీసుకున్నారనే విషయం ఇపుడు బయట పడింది. గత నెల 16వ తేదీన షాపు అద్దెకు తీసుకున్న మండల్ తన దుఖానం పక్కన ఉన్న బంగారం దుకాణానికి కన్నం వేసేందుకు ప్రయత్నిం చాడు. గత కొద్దిరోజులుగా తన షాపు నుంచి రంధ్రం తవ్వి దొంగతనంకు స్కెచ్ వేసాడు. అయితే అది బయట పడడంతో మండల్ పరారైపోయాడు. అయితే తన షాపులో దొంగతనం యత్నానికి ఎవరో యత్నించారని సదరు బంగారు షాపు వర్తకుడు పోలీసులకు నోటి మాటగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు తీసుకున్న పోలీసులు స్వతంత్ర్య దర్యాప్తు మొదలుపెట్టారు. ఒక దొంగకు దుకాణం అద్దెకు ఇవ్వడమేంటంటూ అప్పారావును స్టేషన్‌కు పిలిపించుకుని విచారణ చేపట్టారు. ఆయన షాప్‌కి పోలీసులు తాళం వేసేశారు. మండల్ ఇచ్చిన అడ్వాన్స్ రూ.2లక్షలు ఇవ్వాలంటూ బేరం మొదలు పెట్టేసారు. ఇందులో నేను చేసిన తప్పిదం ఏమిటని అప్పారావు 8వ పేజీలో

# సబ్బవరంలో దారుణం..

## గృహిణిని హత్యచేసి కాల్చేసిన దుండగులు



అనకాపల్లి, ఆగస్ట్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సబ్బవరంలో దారుణం చోటు చేసుకుంది. సబ్బవరం మండలం బంజరి వద్ద గుర్తు తెలియని గర్భవతిని హత్య చేసి కాల్చిపడేసిన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పరిశీలించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్- టీం తనిఖీలు చేశారు. హతురాలి వయసు 32బి35 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. కాళ్లు చేతులు కట్టేసిబి పీక నులిమి చంపేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పరిశీలించి పోలీసులను వివరాలు అడిగి తెలుసకున్నారు. ఇంత దారుణానికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని అన్నారు. కాగా సంచలనం రేకెత్తించిన ఈ హత్య కేసును చే దించేందుకు పోలీసు బృందాలు తీవ్రంగా అన్వేష చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

# ప్రతి మనిషి మర్యాదగా బ్రతకడానికి ప్రయత్నం చేయాలి

## నిరాశ్రయులకు కొత్త ఆశను ఆవిష్కరించిన సీపీ శంఖబ్రత బాగ్చి -జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా 250 యాచకులను రెస్క్యూ చేసి షెల్టర్‌కు తరలింపు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరం భిక్షాటన రహిత నగరంగా తీర్చి దిద్దటానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే.. విశాఖ మహానగరంలో భిక్షాటన పూర్తిగా లేకుండా చేసి, యాచకులకు తగు ఆశ్రయం కల్పించడానికి ఆయన పది నెలలకు ముందు నుండే జ్యోతిర్గమయ కార్యక్రమం తలబెట్టారు. అందులో భాగంగా 250 యాచకులను రెస్క్యూ చేసి షెల్టర్‌కు తరలించారు. గురువారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమసోమా జ్యోతిర్గమయా అనగా చీకటి నుండి వెలుతురు వైపు ప్రయాణం అన్నారు. ప్రతి రోజు చూస్తూ ఉంటాను బిక్షాటన చేయడం బిక్షం అడగడం, నిరాశ్రయులు రోడ్డు మీద పడుకోవడం బాధగా ఉండేదన్నారు.. మనిషి ఎందుకు భిక్షాటనం చేయాలనీ, ప్రతి మనిషి మర్యాదగా బ్రతకడానికి ప్రయత్నం చేయాలన్నారు. బెగ్గర్ ఫ్రీ సిటీ అంటే ఇక్కడ బిక్షం అడిగిన వారిని వేరే, వేరే చోటికి తీసుకొని వెళ్లి వదిలేసి వచ్చేయడం అప్పుడు వైజాగ్ సిటీలో బెగ్గర్స్ అనేవాళ్ళు ఉండరులన్నారు. కానీ వేరొక దగ్గర ఉంటారనీ, అది పరిష్కారం కాదన్నారు, బెగ్గింగ్స్ ఫ్రీ సిటీ అంటే ఇక్కడ వాళ్ళు పనిచేయాలన్నారు. పనిచేయలేని వాళ్లకు ఆశ్రయం కల్పించాలన్నారు. పని చేయగలిగే వారికి పనిచేయటం అవకాశం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఆశ్రయం అంటే, అక్కడ నేరస్తులు కూడా ఉంటారనీ, కావున పోలీస్ స్టేషన్లో ఆశ్రయం కల్పించడం వీలుకాదన్నారు కావున షెల్టర్స్ నిర్వాహకులకు అలాగే దాతలకు మీటింగ్స్ ఏర్పాటు చేసి రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు. అందుకుగాను షెల్టర్ నిర్వాహకులు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు. వైజాగ్ సిటీ పోలీస్, వైజాగ్ వాలంటీర్స్ కలిసి ముందుగా సర్వే చేయడం జరిగిందనీ, ఈ సర్వేలో వైజాగ్ వాలంటీర్స్ కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, హార్బర్ సిఐ సింహాద్రి నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తిరుపతి రావు, సిఐ చప్పా ప్రసాద్ (వీఆర్) కూడా ఉండడం జరిగిందన్నారు.డీసీపీలు, ఏసిపిల ఆధ్వర్యంలో అందరి సిఐల ఆధ్వర్యంలో ఈ గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. 243 నెంబర్ తీసుకురావడం జరిగిందన్నారు. అందులో వాళ్లకు హెయిర్ కటింగ్, స్నానం చేయించి, బట్టలు ఇవ్వడం జరిగినది మరియు టిఫిన్స్, భోజనం పెట్టడం జరిగింది. 243 నెంబర్స్‌లోను 45 మెంబర్స్ బాగా ఉన్నారన్నారు. కావున వాళ్ళ ఫ్యామిలీ మెంబర్స్‌ని పిలిపించి వాళ్లతో మాట్లాడి వాళ్లకి అప్పగించడం జరిగిందన్నారు. 9 మంది మెంటల్ హెల్త్ కండిషన్ బాగోలేనందున వాళ్లను గవర్నమెంట్ మెంటల్ హెల్త్ కేర్ హాస్పిటల్ లకు వైద్య నిమిత్తం అప్పగించడం జరిగిందన్నారు. 189 మంది మిగిలారనీ,వాళ్లను రిఫరెన్స్ షెల్టర్స్ నకు రీహాబిలేషన్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇంకా కొంతమంది మిగిలిపోతారనీ వారు కూడా పనిచేయగలరనీ అన్న వాళ్లకి పని ఇప్పించడం, చేయలేనటువంటి వారికి ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు.. అలాగే తదుపరి ట్రాన్స్ జెండర్స్ వల్ల కూడా ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కావున వాళ్లకు కూడా పనిచేయగలవారికి పని ఇప్పించి, చేయలేనటువంటి వారికి ఆశ్రమం కల్పిస్తాం. జైలు నుండి వచ్చిన వాళ్లకు ఎటువంటి ఆధారం ఉండదు కాబట్టి పని ఇప్పించి మర్యాదగా బ్రతకడానికి అవకాశం చూపిస్తాం. ఇవన్నీ వన్ బై వన్ జరుగుతుంది. మిషన్ జ్యోతిర్గమయ అనేది ఫస్ట్ స్టెప్ అని,విశాఖ నగరంలో సేవా తత్పరత ఉండే దాతలు ఉన్నయెడల, ముందుకు వచ్చినట్లయితే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసి నగర కీర్తి ప్రతిష్టలు పెంపొందించవచ్చని ఈ సందర్భంగా తెలియజేసారు.జ్యోతిర్గమయ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి సీపీ తమ కృతజ్ఞతలు తెలియజేసి, సన్మానించారు.

# నిత్య అన్న ప్రసాదం పథకానికి 36 ఏళ్లు పూర్తి

సింహాచలం, ఆగస్టు 14,ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాదం పథకం నేటితో 36 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 37వ వసంతంలోకి అడుగుపెట్టింది. ?1989 ఆగస్టు 14న, దేవస్థానం ఉద్యోగులు మొదటి విరాళములుతో ఈ పథకాన్ని ప్రారంభించారు. దాతల ఉదారత, ఉద్యోగుల కృషి, మరియు భక్తుల ప్రేమాభిమానాలతో ఈ పథకం నిరాటంకంగా కొనసాగుతూ లక్షలాది మంది భక్తులకు రుచికరమైన అన్నప్రసాదం అందిస్తోంది. ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. 37వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం ప్రత్యేకంగా భక్తులకు చక్ర పొంగలి, బూరి, పులిహోర, రైస్,పప్పు, కూర, సాంబారుతో కూడిన రుచికరమైన అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు నిరంతరం సహకారం అందిస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దాతల సహకారం వల్లే ఈ పవిత్రమైన కార్యక్రమం 36 ఏళ్లుగా నిరాటకంగా కొనసాగుతుందని అన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

7వ తరువాయి ..

విద్యుత్ వైర్లు లేని ప్రదేశంలో అమర్చుకోవాలని, చెట్లు కొమ్మలు తొలగించినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బందికి గాని 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు దాని ముందుగా తెలియజేయాలని చెప్పారు. విద్యుత్‌కి సంబంధించిన సమస్యలు పరిష్కారాల కొరకు విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని వీధి దీపాలకు సంబంధించి ఫ్యూజ్ వైర్లు మరమ్మత్తులకు లైన్లు క్లియరెన్స్ తీసుకుంటే తప్ప పాడైన స్విచ్లు బల్బులు మార్చుట తదువరి అనుమతించిన సిబ్బందికి మాత్రమే చేయాలని ఇతర వ్యక్తులకు పని అప్పగించకూడదని తెలిపారు. తోటల్లో గాని పొలాల్లో గాని ఏ ఇతర ప్రదేశాల్లోనైనా విద్యుత్ ప్రచారం జరిగి తీగలు తెగిపడి ఉంటే నేరుగా తాకరాదని టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలపాలని చెప్పారు. విద్యుత్ వినియోగదారుల వారి వ్యవసాయ పొలానికి నీరు పెట్టినప్పుడు గానీ ఇంటికి అవసరమో నీటి కోసం గానే వాటర్ మోటర్ స్విచ్ ఆఫ్ చేసినప్పుడు కరెంటు షాపులు తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గమనించిన ఎడల ఆ వ్యక్తిని గాని విద్యుత్ పనికిరాని గాని నేరుగా ఎవరో తాకరాదని తక్షణమే విద్యుత్ అధికారికి సిబ్బందికి తెలియజేయాలని తెలియజేశార. వినియోగదారుల వారి ఆవరణలోని అంతర్గత వైరింగ్కు ఉపయోగించే విద్యుత్ వైర్లు స్విచ్లు హోల్డర్లు పరికరాలను నాణ్యత కలిగినవి వాడాలని తెలిపారు. ఇంటికి వాడే విద్యుత్ వైర్లకు మధ్య అతుకులు లేకుండా తగినంత వైరు ఉండేలా చూసుకోవాలని విద్యుత్ వినియోగదారులు వాటర్ హీటర్లు ఎలక్ట్రికల్ ఐరన్ బాక్సు ఎలక్ట్రికల్ కుక్కర్ ఎలక్ట్రికల్ స్టవ్ తదుపరి విద్యుత్ ఉపకరణాలు తో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అనకాపల్లి ఎస్ఐ ఈశ్వరరావు

7వ తరువాయి ..

ప్రాదేయపడిన ఫలితం లేకపోయింది. గంటల కొద్దీ స్టేషన్‌లో పోలీసులు కూర్చోబెట్టడంతో అప్పారావు విసుగు చెందాడు. దీంతో తనకు తెలిసిన ఒక న్యాయవాది ద్వారా ఈ నెల 2న ఎస్ఐ ఇంటికి వెళ్లి మరీ అప్పారావు అభ్యర్థించాడు. తనకు లక్ష లంచం ఇస్తే దుకాణం తెరిచేందుకు అనుమతి, తాళాలు ఇవ్వడంతో పాటు ఈ చోరీ యత్నం కేసులో అప్పారావు ప్రమేయం లేదంటూ చేస్తానని ఎస్ఐ ఈశ్వరరావు స్పష్టం చేసినట్లు తెలిసింది. లాయర్ మధ్యవర్తిత్వం వలన ఆ మొత్తాన్ని రూ.50వేలకు ఎస్ఐ ఈశ్వరరావు కుదించారు. అయితే అప్పటికే అన్నివిధాలా నష్టపోయిన బాధితుడు అప్పారావు ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు రూ.50వేల మొత్తాన్ని గురువారం సబ్ ఇన్ స్పెక్టర్ నివసిస్తున్న రఘురాం కాలనీ ఇంటి వద్దకు వెళ్లి సొమ్ము ఇచ్చేశాడు. అదే సమయంలో అక్కడే మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు.. సొమ్ము తీసుకున్న ఎస్ఐ ఈశ్వరరావును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అయితే ఎడమ చేత్తో డబ్బు తీసుకున్న ఎస్ఐ ఈశ్వరరావు ఏసీబీ అధికారుల్ని చూసిన వెంటనే ఆందోళన చెంది కుడి చేత్తో అదే సొమ్మును తెలివిగా ఇంటి వరండాలోకి విసిరేశారు. అయితే ఆ నోట్లకు అప్పటికే ఈశ్వరరావు చేత్తో తీసుకున్నట్టు రుజువైపోయింది. దీంతో కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టామని ఏసీబీ డిఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. కోర్టు అనుమతి మేరకు ఎస్ఐను రిమాండ్ కు తరలిస్తామన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు..

విశాఖపట్టణం ప్రతినిధి, ఆగస్టు 14, ప్రభాతవార్త

పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు సర్వం సిద్ధమయ్యింది. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను, సాధించిన ఫలితాలను తెలియజేసే విధంగా ఎనిమిది విభాగాల ఆధ్వర్యంలో స్టాళ్లు, ఏడు విభాగాల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నారు. జెండా వందనం జరిగే మైదానంలో పైలట్ వాహనానికి ట్రయిల్ రన్ నిర్వహించి సిద్ధం చేశారు. గౌరవ వందనం సమర్పించేందుకు, పరేడ్ నిర్వహించేందుకు వీలుగా వివిధ రక్షణ బృందాల నుంచి మొత్తం 52 మందికి శిక్షణ అందజేశారు. ఎనిమిది పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని చాటుతూ నృత్యాలు చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. పరేడ్ నిర్వహణకు, ఇతర కార్యకాలపాలకు ఎలాంటి ఇబ్బందులు మైదానంలో రోలింగ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. సాధారణ పౌరులు, అతిథులు ఆశీనులయ్యేందుకు వీలుగా సోఫాలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. బ్యారెక్స్ ప్రాంగణంలోని గోడలకు, మెట్లకు జాతీయ జెండా నమూనాలతో కూడిన రంగులు వేశారు. ప్రధాన వేదికను పూలతో సుందరంగా అలంకరించారు. శాంతికి చిహ్నంగా బెలూన్లను సిద్ధం చేశారు. ప్రధాన వేదికకు రెండు వైపులా అతిథులు ఆశీనులయ్యేందుకు గాను సోఫాలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. కుండీలతో మొక్కలు ఏర్పాటు చేసి వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. ఇదిలా ఉండగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.

## సంక్షేమానికి, అభివృద్ధికి అద్దంపడుతూ... స్టాళ్లు, శకటాలు

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాల వివరాలను తెలియజేస్తూ పలు శాఖలు స్టాళ్లు, శకటాలు ఏర్పాటు చేశాయి. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ఉద్దేశాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి అనే థీమ్ తో వీఎంఆర్డీఏ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం పథకం గురించి వివరిస్తూ విద్యాశాఖ, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, ఎన్టీఆర్ పేదలందరికీ ఇళ్లు పథకంపై గృహ నిర్మాణ శాఖ, పేదరికం రహితం -పీ4 విధానం పేరుతో ప్రణాళికా విభాగం, పీఎం సూర్యఘర్ ఆవశ్యకతను తెలుపుతూ ఈపీడీసీఎల్ శకటాలను ప్రదర్శించను న్నాయి. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే హర్ ఘర్ తిరంగా అనే అంశంపై సమాచార శాఖ ప్రత్యేక స్టాల్ పెడుతుండగా, సంక్షేమ పథకాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీ-యూసీడీ, ఐసీడీఎస్, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, వైద్యారోగ్య శాఖ, బీసీ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, ఏపీఎంఐపీ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. సంబంధిత పత్రాలను సిద్ధం చేశారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు గాను అధికారులను సన్నద్ధం చేస్తూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పలు దఫాలు సమావేశాలు నిర్వహించటంతో పాటు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# భారత నావికా దళానికి చేరిన యుద్ధ నౌక "ఇక్షక్"

7వ తరువాయి ..

నౌకల ఒప్పందం అక్టోబర్ 30, 18న సంతకం చేయబడింది. ఎస్.వి.ఎల్. కోల్‌కతాలోని మెస్సర్స్ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ వర్గీకరణ నియమాల ప్రకారం రూపొందించారు. ఈ నౌక పోర్ట్/హార్బర్ విధానాల పూర్తి స్థాయి తీరప్రాంత మరియు లోతైన నీటి హైడ్రోగ్రాఫిక్ సర్వే మరియు నావిగేషనల్ ఛానల్స్/మార్గాల నిర్ధారణ లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణ కోసం ఈ నౌక సముద్ర శాస్త్ర, భౌగోళిక డేటాను కూడా సేకరిస్తుందని తెలిపారు. ఇక్షక్‌లో డేటా అక్విజిషన్ అండ్ ప్రాసెసింగ్ సిస్టమ్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్, డిజిపిఎస్ లాంగ్ రేంజ్ పొజిషనింగ్ సిస్టమ్స్, డిజిటల్ సైడ్ స్కాన్ సోనార్ వంటి అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ పరికరాలు అమర్చబడి ఉన్నాయి. రెండు డీజిల్ ఇంజిన్లతో నడిచే ఈ ఓడ 18 నాట్లకు పైగా వేగాన్ని సాధించగలదని తెలిపారు. ఈ నౌక యొక్క కీల్ ఆగస్టు 06, 21న వేయబడింది, నవంబర్ 26, 22న నౌకను నీటిలోకి ప్రవేశపెట్టారు. ఈ నౌక డెలివరీకి ముందు నౌకాశ్రయంలో మరియు సముద్రంలో సమగ్ర పరీక్షల షెడ్యూల్‌ను నిర్వహించిందని తెలిపారు. ఇక్షక్ ధర పరంగా 80% కంటే ఎక్కువ స్వదేశీ కంటెంట్‌ను కలిగి ఉంది. ఇక్షక్ డెలివరీ భారత ప్రభుత్వం మరియు భారత నావికాదళం 'ఆత్మనిర్భర్ భారత్' వైపు చూపిస్తున్న ప్రోత్సాహానికి ఒక భరోసా. హిందూ మహాసముద్ర ప్రాంతంలో దేశం యొక్క సముద్ర నైపుణ్యాన్ని పెంపొందించడంలో పెద్ద సంఖ్యలో వాటాదారులు, ఎం.ఎస్.ఎం.ఈ. భారతీయ పరిశ్రమల సహకార ప్రయత్నాలకు ఇక్షక్ డెలివరీ ఒక నివాళి. మహిళా అధికారులు మరియు నావికులకు వసతితో అందించబడిన మొదటి నౌక అని తెలిపారు.

## వైకాపా జిల్లా అధ్యక్షులు కె కె రాజును
# మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్‌సి సెల్ ప్రతినిధులు



గాజువాక,ఆగస్టు 14,ప్రభాతవార్త

గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజును గాజువాక వైకాపా ఎస్సి సెల్ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఎవరైతే గాజువాక నియోజవర్గంలో వైకాపా కోసం కష్టబడుతున్నారో వారికి తగిన ప్రాధా న్యత కల్పించాలని వారికి జిల్లా కమిటీ లోని,రాష్ట్ర కమిటీ లోని గాజువాక నియోజకవర్గం కమిటీలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కష్టబడి పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండ ప్రాధాన్యత ఉంటుందని పార్టీ కి పూర్వ వైభవం కోసం కృషి చేయాలని వారిని కోరారు. కె కె రాజు ను కలిసిన వారిలో గంగులూరు రోజా రాణి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, టేకేటి శ్రీను, ఇంటికి బిల్లి ప్రకాష్, పెద్దాడ ప్రసాద్, ఎలబిల్లి శంకర్రావు, ఈదలపాక మంగరాజు ఉన్నారు.

# 2వ తేదీ ప్రజాస్వామ్యంలో బ్లాక్‌డే..

## శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఫైర్

విశాఖపట్నం ఆగస్టు 14 ప్రభాతవార్త



పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజా స్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్య నారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ అక్కడ జరిగింది పోలింగ్ కాదు, రిగ్గింగ్ అని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడని, అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదని అన్నారు. వ్యవస్థలను భ్రష్టుపట్టించేలా ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు అర్థాన్నే చంద్రబాబు మార్చేశారు. ఎన్నికల అధికారులు, పోలీసులతో ప్రభుత్వం కుమ్మక్కై దొంగ ఓట్లతో గెలిచింది అని చెప్పారు. ఎందుకు ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇంత అభద్రతతో వ్యవహరించింది అని అనుమానం వ్యక్తం చేశారు. మాది మంచి పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఎందుకు ప్రజాతీర్పును కోరకుండా, వ్యవస్థలను భ్రష్టు పట్టించి, అడ్డదోవలో గెలుపొందేందుకు తెగించింది దుయ్యబట్టారు. ఎన్నికలు అంటేనే నిస్పక్షపాతంగా ఉండాలి. స్థానిక ఎంపీని పోలీసులు ఉదయం నుంచే అదుపులోకి తీసుకుని ఆంక్షలు విధించారు. కానీ కూటమి ప్రభుత్వంలోని మంత్రి, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా తమతో వందల కార్యకర్తలను వెంట పెట్టుకుని సెగ్మెంట్‌లో తిరుగుతుంటే, వారికి పోలీసులు భద్రత కల్పించారు. ఓటు హక్కు కోసం పోలింగ్ కేంద్రాలకు వెళ్ళిన ఓటర్ల నుంచి స్లిప్‌లను లాక్కుని, పక్క నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారు అని ఆయన ఆరోపించారు.


### వైయస్ జగన్ వ్యాఖ్యల్లో తప్పేముందీ..? సమర్థించిన బొత్స

ఈ పరిణామాలనే మాజీ సీఎం వైయస్ జగన్ తీవ్రంగా ప్రశ్నించారు. ఇంత వయస్సు వచ్చిన సీఎం చంద్రబాబుకు బహుశా ఇవే చివరి ఎన్నికలు కూడా కావచ్చు, జనం మంచిగా చెప్పునే పనులు చేయాలే కానీ ఇలాంటి మచ్చ తెచ్చుకునేలా చేస్తారా అని ప్రశ్నిస్తే తెలుగుదేశం వారు జీర్ణించుకోలేకపోతున్నారు అని అన్నారు. వైయస్ జగన్ మాట్లాడిన దానిలో తప్పేముందీ అని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన ఇటువంటి అప్రజాస్వామిక విధానాల వల్ల ఆయన చరిత్రలో మచ్చపడిన నేతగా నిలిచిపోతారని అభిప్రాయపడ్డారు.

### డీఐజీ కోయ ప్రవీణ్ తీరు దారుణం..

కోయ ప్రవీణ్ డీఐజీ స్థాయి అధికారిగా వ్యవహరించిన తీరు దారుణంగా ప్రవర్తించారని శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన ఒక అధికారి ఏకపక్షంగా వ్యవహరించే తీరు ఇదేనా అని అన్నారు? కడప పార్లమెంట్ సభ్యుడిని ఉదయం నుంచి నిర్బంధంలోకి తీసుకున్నారని. కూటమి ప్రభుత్వంలోని మంత్రిని మాత్రం పోలీస్ బందోబస్త్ మధ్య సెగ్మెంట్‌లో విచ్చలవిడిగా తిరిగేందుకు అనుమతిస్తారు అని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కె. కె. రాజు, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల సాగునీటికి ఆటంకం కలగనున్న ల్యాండ్ పూలింగ్‌ను నిలిపివేయాలి..



పద్మనాభం,ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలో కొవ్వాడ,గందవరం, అనంతవరం గ్రామాలకి సాగునీటి ఆటంకం కలగనున్న కొవ్వాడ గ్రామంలో జరుగుతున్న ల్యాండ్ పూలింగ్ సర్వేను నిలిపివేయాలని కొవ్వాడ గ్రామ పెద్దలు,నాయకులు, రైతులు గురువారం తహశీల్దారు కె.ఆనందరావుకి వినతిపత్రంను అందజేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు విజయబాబు, లోకనాదం, కోన రమణ మాట్లాడుతూ ఈ గ్రామాలు వర్షాదారమైనవని, కొండలపై పడిన వాననీరు వాగుల ద్వారా వచ్చి ఈ మూడు గ్రామాల చెరువులు నిండుతాయని వారు వివరించారు. వాగుల ద్వారా నీరు వచ్చిన ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. అలాగే భూములు కోల్పోయిన ఎస్ సి సన్నకారు చిన్నకారు రైతులు జీవనోపాది కోల్పోతారని తెలిపారు. ఈ ల్యాండ్ పూలింగ్ గ్రామంలో వేరేచోట నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.

# వాల్తేర్ ఫోటోగ్రఫీక్ సొసైటీ రజతోత్సవ పోస్టర్ విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వాల్తేరు ఫోటోగ్రఫీ సొసైటీ 25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే రజతోత్సవ సంబరాల పోస్టర్ ౧ ం ం ఎా ం ం విజయమెడికల్ సెంటర్ హాల్‌లో విజయ మెడికల్ ఎండి డా.సుమన్ కలగర, సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ సీనియర్ ఫోటో జర్నలిస్ట్ ఎం వి శ్రీనివాసరెడ్డి రజతోత్సవ కార్యక్రమాలు వివరించారు. 19వ తేదీ ఏయూ హిందీ విభాగం పద్మభూషన్ యర్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సెమినార్ హాల్లో సుమారు వెయ్యి ఫోటోలతో ఫోటో ప్రదర్శన నిర్వహించబడుతుంది. అనంతరం లిపికా రెడ్డి, శిష్యబృందంతో శ్రీనివాస కళ్యాణం, మహిషాసుర మర్దిని నృత్య రూపకం ప్రదర్శించబడుతుంది. వాల్తేరు ఫోటోగ్రఫీ సొసైటీ 2000 సంవత్సరంలో ఆవిర్భవించిన దగ్గర నుంచి ఫోటో ప్రదర్శనలు ఉచిత ఫోటో గ్రఫీ క్లాసులు, వర్క్ సాపులు ఫోటో షూట్లు, నిర్వహిస్తూ అలాగే నేషనల్ కెమెరా డే సందర్భంగా పురాతన కెమెరాలు ప్రదర్శనలు చేస్తున్నారు. పత్రికారంగంలో నూ నిష్ణాతుల్కెన వారు వాల్తేరు ఫోటోగ్రఫీ సొసైటీ ఆవిర్భవించిన ఆత్మీయ పెద్లకు పురస్కారాలు అందింస్తామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పత్రికా రంగంలో నిష్ణాతుల్కెన మంగు రాజగోపాల్ వివి రమణమూర్తి ఎం యుంగంధర్‌రెడ్డి, ప్రొ. చల్ల రామకృష్ణ, ఎస్ శివశంకర్, వై శ్రీనివాసరావు ఫోటో జర్నలిజం లో సేవలు అందించిన ఎం విజయరఘునాధరావు, సీనియర్ ఫోటోగ్రాఫర్ గంగాధర్, క్లబ్‌కి తోడ్పడిన విజయమెడికల్ సెంటర్ అధినేత డా.సుమన్, వీడెంటల్ డ్కెరెక్టర్ కెఎం కె రమేష్, డీజీ మెమరీస్ అథధినేత ఎస్ శ్రీనివాసరావు ను సన్మానించుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా క్లబ్‌లో ఉన్న ఫౌండర్ సభ్యులకు, కార్యదర్శి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ ఎం వి శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు పివిఎన్ ష్ తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ రిలీజ్ చేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వి వెంకటేశ్వరరావు, జగపతి రాజు, ఎస్ శ్రీనివాసరావు సతీష్‌కుమార్, వేణుగోపాలరావు, కె ఎం కె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు రోగులకు దుప్పట్లు, రేషన్ పంపిణి

జగదాంబ, ఆగస్టు 14, ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎఎంజి సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి ఆదేశాల ప్రకారం ఎఎంజి పరిసర ప్రాంతాములలో నివసి స్తున్న సుమారు 300 మంది కుష్ఠు వ్యాధిగ్రస్థుల కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, రేషన్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి చేతులు మీదుగా పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 16న శ్రీ గీతాభవన్లో
# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జగదాంబ ఆగస్టు14 ప్రభాతవార్త

పాతనగరం రాజప్ప నాయుడు వీధిలోగల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 17వ తేదీన రుక్మిణి కల్యాణం సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నట్లు సంస్థ పిఆర్ఓ ఎం.వి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 12 వరకు సామూహిక తులసీదళాలతో అర్చన , ఉట్టి కొట్టే సంబరం , శ్రీకృష్ణ వేషధారణ , ఉయ్యాల ఉత్సవం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తారు . 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లోక కళ్యాణార్థం రుక్మిణి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది . పై కార్యక్రమాలలో పాల్గొన దలచిన వారు సంస్థ కార్యదర్శి ఎం వనజాదేవి 703266 2344లేదా నేరుగా కార్యాలయంలో సంప్రదించవలెను .

# జి.ఎస్.ఆర్. ప్రసాద్ సేవలు శ్లాఘనీయం



విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఏ.పీ.ఎస్ఈ బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వర్గీయ జి.ఎస్. ఆర్ప్ర సాద్ సేవలు స్లాగనీయమైనవని అసోసియేషన్ ప్రతినిధులు కొనియాడారు. అమెరికాలో ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన జి ఎస్ ఆర్ ప్రసాద్ సంతాప సభ గురు వారం సీతమ్మధార ఏపీఎస్ఈబి కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ చైర్మన్ ఎం.సింహాద్రి రాజు మాట్లాడుతూ కాలనీ ప్రగతిలో ప్రసాద పాత్ర మరువలేనిది అన్నారు. మన మధ్య లేకపోయినా ఆయన సేవలు ఆయన మధురస్మృతులు నిత్యం మనం వెంట ఉంటాయన్నారు. అసోసియేషన్ ఇంచార్జ్ అధ్యక్షులు కే. రామారావు (సింగర్ )ప్రధాన కార్యదర్శి కే. సత్తిరాజు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమం అందరి మన్ననలు అందుకునేలా స్వర్గీయ ప్రసాద్ తీర్చిదిద్దే వారిని గుర్తు చేశారు. అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు సి. సుజని మాట్లాడుతూ వినాయక చవితి, దసరా వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలను, సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి వాటిని విజయవంతం చేయడంలో ప్రసాద్ కీలక పాత్ర పోషించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సారధులు పి. జయప్రద,ఎం నాగేంద్ర కుమారి,ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి. కె. రామేశ్వరీ తదితరులు పాల్గొని జి ఎస్ ఆర్ ప్రసాద్ కు నివాళులర్పించారు. ఎం. సింహాద్రి రాజు, కె. రామారావు, కే.సత్తిరాజు,సి. సృజనలు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMAD AFROZ AARIF S/O HAJI AARIF ISMAIL previously called AFROZ AARIF R/O 45-58-6/5, NARASIMHA NAGAR, AKKAYYAPALEM, VIZAG now changed my name from AFROZ AARIF to MOHAMMAD AFROZ AARIF Henceforth I will be called as MOHAMMAD AFROZ AARIF for all purposes.
(Ro.18664)

★ I, CHEVVU LATHA REDDY W/O CHEVVU BHANU PRASAD REDDY previously called PAGIDELA LATHA R/O 23-121, SRI ADITYA LAKSHMI NARASIMHA RESIDENCY, TULASI NAGAR, PM PALEM, VIZAG now changed my name from PAGIDELA LATHA to CHEVVU LATHA REDDY Henceforth I will be called as CHEVVU LATHA REDDY for all purposes.
(Ro.No.18676)

★ I, ALLAM RAJUNAIDU S/O ALLAM SIMHACHALAM previously called ALLEAM RAJUNAIDU R/O GUNNEMPUDI MAIN STREET, BUTCHIYYAPETA, ANAKAPALLI now changed my name from ALLEAM RAJUNAIDU to ALLAM RAJUNAIDU Henceforth I will be called as ALLAM RAJUNAIDU for all purposes.
(Ro.No.18698)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

స్వాధీనత ప్రకటన U/S 13(4)
(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ పోకల వెంకట రవితేజ, తండ్రి : పోకల పెంటయ్య, డి.నెం.39-22-12/1, కళింగ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007. వేరొక చిరునామా: శ్రీ పోకల వెంకట రవితేజ, తండ్రి : పోకల పెంటయ్య, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, రత్నవల్లీస్ కేశవ్ శివ, ప్లాట్ నెం.హెచ్ఐజి - 8, మాధవధార, విశాఖపట్నం - 530009. శ్రీమతి పోకల ఆదిలక్ష్మి (హామీదారు), భర్త: పి. పెంటయ్య, డి.నెం.39-9-150/5, తెన్నేటి నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007 (Home Loan A/c No.40718673815, Suraksha Loan A/c No.40718675201, Home Loan A/c No.41315224384) వారు తేది.06-06-2025 నాటికి రూ.47,73,643/- (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.07-06-2025 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.06-06-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.11.06.2025న వార్త మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది. (తదుపరి జమలు చెల్లించినచో తీసివేయబడును)

ఋణగ్రహీత/హామీదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది. 12-08-2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.06-06-2025 నాటికి రూ.47,73,643/- (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 07-06-2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (తదుపరి జమలు చెల్లించినచో తీసివేయబడును)

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: విశాఖపట్నం, ద్వారకా నగర్ సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మాధవధార గ్రామం, సర్వే నెం.14/పి లోని 625.5 చ॥గ॥లు లేదా 522.99 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 62.55 చ॥గ॥లు లేదా 52.29 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో మాధవధార వుడా లే అవుట్ యొక్క ఆమోదపు ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.హెచ్ఐజి-8 యొక్క ఉత్తర భాగమున నిర్మించిన "రత్నవల్లీస్ కేశవ్ శివ" మొదటి అంతస్తు నందు 1320 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కార్పెట్ ఏరియా 939.24 చ॥అ॥లు + బెటర్ వాల్ ఏరియా 66.38 చ॥అ॥లు + బాల్కనీ ఏరియా 75.21 చ॥అ॥లు + కామన్ ఏరియా 239.17 చ॥అ॥లు) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫినిష్డ్ లెవెల్ వరకు గల ఫ్లాట్ నెం.202 యావత్తు ఆస్తి. మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు: రెగ్యులరైజ్ గడ్డ (ప్రస్తుతం 30 అ॥ల వెడల్పు రోడ్డు), దక్షిణం : బి. మురళీ కృష్ణ గారి ప్లాట్ నెం.హెచ్ఐజి-8 యొక్క భాగం, పడమర : ప్లాట్ నెం.హెచ్ఐజి-7, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు : తూర్పు వైపు: 110'.3" లేదా 33.61 మీ॥లు, దక్షిణం వైపు: 55'.7" లేదా 16.94 మీ॥లు, పడమర వైపు : 103'.6" లేదా 31.54 మీ॥లు, ఉత్తరం వైపు : 50'.0" లేదా 15.24 మీ॥లు., మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202కు హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్. (సేల్ డీడ్ నెం.329/2022, తేది.24.01.2022, ద్వారకా నగర్ ఎస్ఆర్ఓ ప్రకారం)

తేది : 12-08-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1 బ్రాంచ్

Main tab page 62_Main tab page 62.qxd 8/14/2025 11:33 PM Page 1



# ఉత్పత్తి, వినియోగం నివారించడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

*- గంజాయి వినియోగం సమాజానికి చేటు*

*- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్*

**పాడేరు,ఆగస్టు 14, ప్రభాతవార్త**

గంజాయి వినియోగం సమాజానికి చేటని, గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈగల్, పోలీస్, వ్యవసాయశాఖ, అటవీశాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఎక్సైజ్, అటవీ శాఖ, డిఆర్డిఏ, సిపిఓ, డ్వామా, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాలకు హాజరైన సంబంధిత శాఖల అధికారులు పూర్తి డేటా తో హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, రవాణా, వినియోగం పై దృష్టి సారించి వినియోగం తప్పు అన్న విషయాన్ని విద్యార్థులకు అవగాహనా కల్పించాలన్నారు. అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేసుకొని గంజాయి నిర్మాలనపై ప్రజల్లో అవగాహనా కల్పించాలన్నారు. గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు,



ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై కళాశాలల్లో అవగాహనా సదస్సులు, డి.ఎడిక్షన్ సెంటరుకు ఎంత మంది వచ్చారని, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి సాగు చేసే రైతులు, సరఫరాదారులు పై ప్రత్యేక దృష్టి పెట్టి అటు వంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. ఉత్పత్తి, వినియోగం నివారించడానికి సంబంధిత శాఖలు రోడ్ మ్యాప్ (యాక్షన్ ప్లాన్) చేయాలన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలన్నారు. గంజాయి సాగు చేసినా,రవాణా చేసినా వారి స్థిర, చరాస్తులను జప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గంజాయి స్మగ్లర్లకు గిరిజన గ్రామాల్లో ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. బస్టాండ్లలో పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. జాతీయ విద్యా విధానాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ముందుగా ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిడికి పాఠశాలలు సందర్శించి విద్యార్థుల్లో మార్పులను గుర్తించి వారికీ అవగాహనా అందజేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్, డిఎఫ్ఓ పి వి సందీప్ రెడ్డి, (వర్చువల్), జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి క్రాంతి, సిపిఓ పి.ప్రసాద్, ఎల్డిఎం మాతునాయుడు, ఈగల్ టీమ్ అనిల్, వివిద శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## చోడవరంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ సంబరాలు

**చోడవరం, ఆగస్టు 14, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గం కేంద్రం చోడవరంలో ఘనంగా అన్నదాత సుఖీభవ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర సాయంతో వ్యవసాయ పెట్టుబడికి తొలి విడత సాయం కింద రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు పడినందున కూటమి నాయకులు కార్యకర్తలతో కలసి ప్రభుత్వానికి ఘనంగా కృతజ్ఞతలు తెలుపుతూ కొత్త ఊరు జంక్షన్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు రైతు సంబరంలో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అలాగే రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి సాయం నుండి పంట అమ్మకం వరకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు వ్యవసాయంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి కూటమి ప్రభుత్వం మరింత సులభతరం చేసిందని గుర్తు చేశారు గత ప్రభుత్వంలో 13500 ఇస్తే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 20000 రూపాయలు రైతులకు ఆర్థికంగా సాయం అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), చోడవరం టౌన్ అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, దేవరపల్లి వెంకట అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలల్లో పంద్రాగష్టు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**నక్కపల్లి ఆగష్టు14, ప్రభాతవార్త**



మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, నాగన్నదొర, పతివాడ విజయ, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, జయశ్రీ, బషీర్ ఖాన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించేలా రిహార్సల్స్ నిర్వహించారు. ఉదయం నుండి పాఠశాలలను సర్వాంగసుందరంగా పండుగ వాతావరణంలా తీర్చిదిద్దారు. గత నాలుగురోజులుగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు పెద్దల చేతులమీదుగా బహుమతులను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు.

## ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడండి

**- ఆర్థిక సహాయం ప్రకటించాలి - సిఐటియు డిమాండ్**

**పాడేరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే నిర్ణయం తీసుకుందనీ. ఈ పథకం వల్ల ఆటో కార్మికులు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా వారి జీవనోపాధి దెబ్బతింటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం పాడేరు జిల్లా కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్లో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం వలన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళా ప్రయాణికులు లాభపడతారని మేము అంగీకరిస్తున్నామనీ అయితే ఈ నిర్ణయం కారణంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగులు ఆటో కార్మికులుగా జీవనం సాగిస్తున్నారని, ఈ పథకం వలన ఆటో రిక్షా డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని అయన అన్నారు. రోజువారీగా ప్రయాణికుల మీద ఆధారపడి జీవనం సాగించే ఆటో కార్మికులు, ఈ పథకం అమలు తర్వాత ఆదాయంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు ఇప్పటికే మార్కెట్లో నిత్యవసర ధరలు పెరిగి, ఆటో డీజిల్ ధరలు పెరగడం వలన తీవ్రమైన ఇబ్బందులు అనుభవిస్తున్నారు నేపథ్యంలో,ల్ రుణ భారం, వాహన సంరక్షణ ఖర్చులు వంటి భారం మోస్తూ ఉన్న ఆటో కార్మికులు ఇప్పుడు ఆర్థికంగా కుదేలయ్యే పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో రిక్షా కార్మికులకు ప్రత్యేక ఆర్థిక సాయాన్ని ప్రకటించాలని, రుణ సబ్సిడీ, ఇంధన సబ్సిడీ, మరియు వాహన బీమా సబ్సిడీ వంటి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సంవత్సరానికి 25000 ఆర్థిక సహకారం చేస్తూ ఐదు లక్షలు ఆటో కొనుగోలు నిమిత్తం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు ఉమామహేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆదివాసి ఆటో కార్మిక సంఘం యూనియన్ నాయకులు సంజీవరవు, సుందరరావు, వెంకటరావు, బాలు, సురేష్, కిరణ్, అనిల్, సాయి, దశు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు వల్ల ఒరిగిన విద్యుత్ స్తంబాలు... విద్యుత్ పునరుద్దరణ

**రాజవొమ్మంగి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



తీవ్రంగా కురుస్తున్న వర్షాలు వల్ల చికిలింత గ్రామ సమీపంలో 11 కె. వి. విద్యుత్ లైన్ లో గల స్తంబాలు రెండు ఒరగటంతో మారుమూల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గురువారం ఇన్ ఛార్జి ఏ. ఇ కె. అబ్బాయిదొర పర్యవేక్షణలో సిబ్బంది స్తంబాలను ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్దరణ చేశారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి ఏ. ఇ కె. అబ్బాయిదొర, జె. ఇ పోలేశ్వరరావు, రాజేష్, వరప్రసాద్, శ్రీనివాస్ దొర, ప్రకాష్ దొర, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత మెగా వైద్యశిబిరం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలంలోని పెదగుమ్ములూరు సచివాలయం వద్ద మహిళలకు గురువారం నాడు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శ్రీ చిన్న జీయర్ స్వామి వారి వికాస తరంగిణి వేంపాడు శాఖమహిళా ఆరోగ్య వికాస్, మహిళా ఆరోగ్య వికాస్ విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో అంకాలజిస్ట్, గైనకాలజిస్ట్ డాక్టర్ లీల బృందంతో కూడిన 8 మంది వైద్య నిపుణులు మహిళలకు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు సుమారు 100 మంది మహిళలకు నిర్వహించారు. కొలనోస్కోపీ టెస్ట్ ద్వారా గర్భాశయ ముఖద్వారం స్వయంగా చూపించడం జరుగుతుందని వైద్యులు లత తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు విఐఏ, ప్యాప్స్, హెచ్‌పివీ టెస్టులు ద్వారా అసాధారణమైన సమస్యలు గానీ, తేడాగానీ గుర్తిస్తే ఉచితంగా మందులు అందిస్తారు. సాధారణ ఇన్ఫెక్షన్ అయితే ఒక వారం రోజులు మందులు వాడించి , తిరిగి మరలా పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. సమస్య తొలగకపోతే పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. 35 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా ఏడాదికి ఒకసారి బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్, 3 సంవత్సరాలకు ఒకసారి సర్వైకల్ స్క్రీనింగ్ టెస్ట్, ప్రవెంటివ్ స్క్రీనింగ్ టెస్ట్ లు తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. కుటుంబ నేపద్యం, సురక్షితంగా కాని లైంగిక చర్యలు, చిన్న వయస్సులోనే వివాహాలు ఈ వ్యాధులకు ప్రధాన కారణాలుగా తెలిపారు. నెలసరి ఋతుక్రమంలో అధిక రక్తస్రావం, ఋతుక్రమం ఆగిపోయి , మెనోపాజ్ దశలో, రక్తంతో కూడిన వైట్ డిశ్చార్జ్, లైంగిక చర్యలలో రక్తస్రావం వంటివి ఈ వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు అన్నారు. 35 సంవత్సరాల వయసు దాటిన ప్రతి మహిళా వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి అని అన్నారు. మహిళలు ఈ వ్యాధిపై అవగాహన ఏర్పరచుకోవాలి కోరారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబంలోని మిగతా అందరూ ఆరోగ్యంగా ఉంటారని లత చెప్పారు. ఈ కార్యక్రమంలో వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి రఘు, మాజీ ఎంపీపీ వినోద్ రాజు, టిడిపి నాయకులు నవీన్ రాజుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సుజాత, సుభాష్, బొడ్డా కుమారి, శ్యామల తదితరులు సేవలు అందించారు.

## నారు మడిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**- వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కాగిత గ్రామంలో పొలం బడి కార్యక్రమము నిర్వహించారు. శుక్రవారం వరి నాడు మాడులను క్షేత్ర పర్యటన చేశారు. ప్రస్తుతం నారుమడులలో ఎలాంటి చీడపీడలు లేకపోయినప్పటికీ గత మూడు, నాలుగు రోజులుగా వాతావరణం చల్లగా ఉండడం, మేఘావృతమై ఉండడం వల్ల పొడ తెగులు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి ఎక్కడైనా నారు చనిపోవడం మొదలైతుందని అనిపించినా, ఎండుతున్నట్లు అనిపించినా హెక్సాకొనజోల్ మందు ఒకసారి పిచికారి చేస్తే సరిపోతుంది అన్నారు. ఎక్కడైనా నీట మునిగిన నారుమడి ఉన్నట్లయితే నీరు తొలగిపోగానే రెండు కేజీల యూరియా ఒక కేజీ పొటాష్ ఎరువులను ఐదు సెంట్ల నారుమడిలో చల్లాలని తెలియజేశారు. వ్యవసాయ పథకాలు అందాలి అంటే పంట పండించే ప్రతీ రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్షేత్ర పర్యటన లో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, ఏ ఈ ఓ శ్రీనివాస్,సాయి కుమారి, ఆర్ ఎస్ కె సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం గిరిజనులు గగ్గోలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న ఎస్టీ కాలనీ లో గిరిజనులు త్రాగునీటి కోసం గగ్గోలు పెడుతున్నారు.ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. త్రాగునీరు లేక కలుషిత నీరు త్రాగాల్సి వస్తోందని గిరిజనులు పొడుగు లక్ష్మి, వంటిపల్లి పాపారావు, తాటికొండ సత్తిబాబు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. 20 రోజులు క్రితం చేతి పంపు మరమ్మత్తులకు గురి కాగా, పంచాయితీ వారికి చెబితే ఎంపిడిఓ ఆఫీస్ వారు చేస్తారని చెబుతున్నారని పొడుగు లక్ష్మి,అన్నారు. ప్రజలు కలుషిత నీరు వలన టైపాయిడ్, ఇతర వ్యాధులకు గురికాకుండా చేతి పంపు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు. చిన్నయ్యపాలెం, జడ్డంగి వాల్మీకి నగర్ లో కూడా చేతి పంపులు పరిస్థితి ఇలాగే ఉంది.

## ఘనంగా హర్ ఘర్ తిరంగి ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రధాన మంత్రి పిలుపుమేరకు గురువారం హర్ ఘర్ తిరంగి యాత్ర నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి పట్టణంలోని జాతీయ జెండాలు పట్టుకుని స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 79వ స్వతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులతో కలిసి త్రివర్ణ పతాకాలను చేతబట్టి స్కూల్ నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వస్తూ మాతరం మాతరం వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. అధ్యాపకులు సువర్ణ తోపాటు పరుగులున్నారు.

## ఎర్రవరం జలపాతం సందర్శన తాత్కాలికంగా మూసివేత

**- తహసిల్దార్ జి ఆనంద్‌రావు**

**చింతపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



మండలంలోని గొందిపాకల పంచాయతీ ఎర్రవరం జలపాతాన్ని రెవెన్యూ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. వర్షాలు తగ్గేవరకు పర్యాటకులు సందర్శనకు రావద్దని స్థానిక తహసీల్దార్ జి ఆనంద్‌రావు తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల రాగల ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా, మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేసింది. గిరిజన ప్రాంతంలో ఉన్న జలపాతాలు సైతం ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రమాద సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పర్యాటకుల సందర్శనలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ రెవెన్యూ ఉద్యోగులను ఎర్రవరం జలపాతానికి పంపించి జలపాతానికి వెళ్లే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తూ కంచ కట్టించారు. వర్షాలు తగ్గేవరకు జలపాతాన్ని సందర్శించేందుకు ఎవరిని అనుమతించవద్దని స్థానిక గిరిజనులకు తెలియజేశారు. బాగా ప్రస్తుతం జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇటువంటి సందర్భంలో జలపాతాల సందర్శన మంచిది కాదని ప్రాణ హాని కలిగే అవకాశం ఉందని తహసిల్దార్ తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**- జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ**

**పాడేరు, ఆగష్టు 14, ప్రభాతవార్త**



79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పాడేరు తలారిసింగి స్కూల్ మైదానంలో జరుగనున్న జెండా వందనం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు. ఉదయం 9.00 గంటలకు జిల్లా కలెక్టర్ జెండా వందనం చేసి స్వాతంత్ర దినోత్సవ సందేశం ఇవ్వనున్నారు. ప్రభుత్వం సంక్షేమ, వైద్య ఆరోగ్య, గ్రామ



పంచాయతీ, రవాణ, గృహనిర్మాణం,ఎపిఈపిడిసిఎల్, డ్వామా, ప్రత్యేక మైనర్ ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సహకార సంస్థ, పౌర సర్పరాలు, ఇంజనీరింగ్ శాఖల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే శఖతాలు, అలాగే పలుశాఖల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే ఎక్సిబిషన్ స్టాల్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పరిశీలలో సహాయ కలెక్టర్ సాహిత్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## డ్యూటీలకు డుమ్మా కొడుతూ.. వినూత్న పద్ధతిలో ఫేషియల్ అటెండెన్స్

*- అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి*

*- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ*

**పాడేరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**



పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న, అధికారులు కొత్త టెక్నాలజీ ట్రైనింగ్ విద్యార్థులతో ఫేషియల్ అటెండెన్స్ వేయిస్తూ డ్యూటీ కి రాకుండా అన్నా రెండు వీడియోలు వైరల్ అయిన సంగతి విధితమే.ఇది వాస్తవానికి పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీలకి ఎగనామం పెడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మోసం చేస్తూ డ్యూటీ కి హాజరైనట్లుగా వినూత్న పద్ధతిలో ఫేషియల్ అటెండెన్స్ (ముఖ హాజరు) వేసుకుంటున్న పెదబయలు, చింతపల్లి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మరియు జి మాడుగుల మండలం బంధవీధి ఎల్ఎస్ఏ గా పని చేస్తూ గత మూడు వారాల క్రితం ట్రాన్స్ఫర్ వెళ్లిన అధికారి. మరియు పెదబయలు క్రింది స్థాయి ఉద్యోగి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంహార్ధక శాఖలో పనిచేస్తున్న అధికారులు విధులకు డుమ్మా కొడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మోసం చేస్తూ ట్రైనింగ్ విద్యార్థులతో ఫేషియల్ అటెండెన్స్ (ముఖ హాజరు) వేస్తూ తమ డ్యూటీలకు ఎగనామం పెడుతూ, నెలకు ఒక రోజు చుట్టం చూపు కోసం ఆఫీసుకు కనబడుతున్న అలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే కొంతమంది అధికారులు ఇలాంటి కొత్త పద్ధతుల్లో దారులు వెతుక్కుంటూ ప్రజలకు మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

## గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయి

**- అభివృద్ధి సంక్షేమంకి పట్టం కట్టిన ఒంటిమిట్ట పులివెందుల ప్రజలు**

**- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**



గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిజీవని.. అభివృద్ధి సంక్షేమం కి పట్టం కట్టిన ఒంటిమిట్ట,పులివెందుల ప్రజలు తగిన బుద్ధి వైసిపి చెప్పారని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కిడారి క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన9 విలేఖర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముందుగా పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి , ఒంటిమిట్టి జెడ్పీటీసీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి కి అభినందనలు తెలిపారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ పులివెందులలో వైసీపీ కి డిపాజిట్లు కూడా రాకపోవడం జగన్ కి చెంప పెట్టు అని అన్నారు. గతంలో పులివెందుల లో ఎన్నికలు అప్రజాస్వామ్యం గా జరిగాయి. ప్రస్తుతం ప్రజాస్వామ్యం బద్దంగా పులివెందుల ఎన్నికలు జరిగాయి. పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది. పులివెందుల ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నారు. ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారు. గతంలో నామినేషన్ వేయడానికి నాయకులు భయపడే పరిస్థితి. ఈసారి నాయకులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారు అభివృధి సంక్షేమం కి ప్రజలు పట్టం కట్టారని పులివెందుల గడ్డపై టిడిపి జెండా ఎగిరింది అని ఒక ఉప ఎన్నికతో పులివెందుల కోట బద్దలైంది. దశాబ్దాల బానిస సంకెళ్లను తెంచేసింది. వైసిపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ రాలేదు.ఇది వైసిపి ఓటమి కాదు జగన్ అహంకారానికి చెంప దెబ్బ. అవినీతి అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు. భయం లేకుండా ఓటేసిన పులివెందుల ప్రజలదే గెలుపు అని అన్నారు.

## ఆకట్టుకున్న విన్యాసం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో 79 సంఖ్యా రూపంలో గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థులు విన్యాసం విశేషంగా ఆకట్టుకుంది.

## చెక్కతో జాతీయ జెండా

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాతో పాటు భారతీయుడు ఇండియా మ్యాప్ ను చెక్కతో తయారు చేశాడు. దీని తయారు చేయడానికి గంట సమయం పట్టిందని రవి తెలిపారు.

## రోగుల సౌకర్యార్థం ప్రాంతీయ ఆసుపత్రికి వాటర్ డిస్పెన్సర్ అందించిన గ్రీన్ ఫీల్డ్ హైవే యాజమాన్యం

**- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జన్మదిన వేడుక సందర్భంగా ఆసుపత్రికి వితరణ**

**చింతపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



స్థానిక ఏరియా ఆసుపత్రికి వచ్చే ప్రజలు, రోగుల సౌకర్యార్థం ఎస్ ఆర్ సి అధినేత, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ హైవే యాజమాన్యం, ఎస్ఆర్సి కంపెనీ ప్రాజెక్ట్ ఇంచార్జ్ రంజిత్ కుమార్, సత్యనారాయణ, ప్రసాద్ లు చింతపల్లి లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే ప్రజలు, రోగుల సౌకర్యార్థం గురువారం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఎస్ ఆర్ సి యాజమాన్యం ఆసుపత్రి సూపరిండెండెంట్ నీలవేణికి వాటర్ డిస్పెన్సెర్ ను బహుమతిగా అందజేశారు. అలిమినేని సురేంద్రబాబు పుట్టినరోజును సేవా దృక్పథంతో నిర్వహించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసిన ఈ వాటర్ డిస్పెన్సర్ రోగులకు, వారి సహాయకులకు ఎంతగానో ఉపయోగపడనుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కంపెనీ సిబ్బంది చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వాసవి, డాక్టర్ ఇందిర ప్రియాంక, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ లావణ్య, డాక్టర్, సంతోష్, డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఎస్ ఆర్ సి కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా బురదగెడ్డ వంతెన

**- కోతకు గురైన పట్టించుకోని అధికారులు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న ప్రయాణికులు**

**అరకు రూరల్ ఆగస్టు 14, ప్రభాతవార్త**



అరకులోయ మండలం ఎండపల్లి వలస సమీపంలో ఉన్న బురద గెడ్డ వంతెన ప్రమాద భరితంగా మారింది గత కొన్ని నెలలుగా వంతెన రహదారి కోతకు గురైనప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో. బురద గెడ్డ మీదుగా ప్రయాణం సాహసాన్ని తలపిస్తుంది. రోజు రోజుకి వంతెన రహదారి కోత తీవ్రత ఎక్కువవుతుండడంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ రహదారి మీదుగా ఉన్నత అధికారులు,రాజకీయ ప్రముఖులు నిత్యం ప్రయాణిస్తున్నప్పటికీ బురద గెడ్డ వంతెన రహదారి దుస్థితిని పట్టించుకోకపోవడంతో స్థానికంగా విమర్శలు విల్లువెత్తుతున్నాయి. ప్రధాన రహదారిలో ఈ పరిస్థితి నెలకొని ఉంటే , మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందని స్థానికులు , వాహన చోదకులు మండిపడుతున్నారు. అలాగే నెలలు గడుస్తున్న బురద గెడ్డ వంతెన రహదారి పరిస్థితి మారకపోవడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊహించని ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు . ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో అరకలోయలో కుండ పోత వర్షాలు కురుస్తుండడంతో బురద గెడ్డ వంతెన రహదారి ప్రమాదకర పరిస్థితి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి .

## ఢిల్లీలో పురస్కారంను అందుకొన్న సర్పంచ్

**రాజవొమ్మంగి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి ఉత్తమ సర్పంచ్ పురస్కారాన్ని అందుకొన్నారు. గురువారం సర్దార్ జంగ్ ఏయిర్ పోర్ట్ ఆడిటో రియంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్ అసిస్టెంట్ డైరెక్టర్ సాయి లహరి షీల్డ్ ను అందించి శాలువాను కప్పి సర్పంచ్ రమణి ని సత్కరించారు. సర్పంచ్ భర్త రాంబాబు కూడా షీల్డ్ ను అందుకొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాలకు ఎంపికయినవారు వీరే

**రాజవొమ్మంగి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రంపచోడవరంలో జరిగే వేడుకల్లో రాజవొమ్మంగి మండలం నుండి ఉత్తమ సేవా పురస్కారాలను అందుకోనున్నవారి వివరాలు ఇలా ఉన్నాయి. జి. సి. సి నుండి ఎల్ ప్రమీలాదేవి (జూనియర్ అసిస్టెంట్, రాజవొమ్మంగి), మత్స్యశాఖ ఏ. మునికుమారి (రాజవొమ్మంగి), సి. హెచ్ రామకృష్ణ ( చికిలింత, సచివాలయం), యం. శ్రీనివాస్ ( వర్క్ ఇన్ స్పెక్టర్, హౌసింగ్ ), బొరగా సునీత ( అంగన్వాడీ వర్కర్, మర్రిపాలెం, చెరుకుంపాలెం పంచాయితీ ), చోడి కృష్ణవేణి అంగన్వాడీ హెల్పర్, రేవటి పాలెం, జడ్డంగి పంచాయితీ ), డి. కిషోర్ బాబు ( లాగరాయి పంచాయితీ గ్రేడ్ 5 సెక్రటరీ), జారగెడ్డ విజయలక్ష్మి (డిజిటల్ అసిస్టెంట్ శరభవరం సచివాలయం) వీరు పురస్కారాలకు ఎంపికయ్యారు.

## ఘనంగా దివంగత కవేర్ల పద్మ తృతీయ వర్ధంతి వేడుకలు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 14, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు దివంగత స్వర్గీయ కవెర్ల. పద్మ తృతీయవర్ధంతిని మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండలం కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు చిన్నారులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ.(సంధ్య) మాట్లాడుతూ దివంగత స్వర్గీయ కవేర్ల. పద్మ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ,పార్టీకి వ్యక్తిగతంగా ఆమె ఎనలేని సేవలందించారని ఆమె పార్టీకి చేసిన సేవలను తెలుగుదేశం పార్టీ, అధిష్టానం గుర్తుపెట్టుకుంటుందని ముంచంగిపుట్టు మండలంలో పార్టీ ని బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేసారని స్వర్గీయ దివంగత కవెర్ల. పద్మ సేవలను ఆమె కొని ఆడారు.ఒక మంచి మనసున్న నాయకురాలి ని కోల్పోయాము అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సినీయర్ నాయకులు, మండల నాయకులు పంచాయతీ నాయకులు పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

**అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధి పొందిన**

# రైతులకు మద్దతుగా ట్రాక్టర్ ర్యాలీ

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు..**



**ఎలమంచిలి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

పట్టణములోని కూటమి పార్టీల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు మద్దతుగా ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా పీఎం కిసాన్ యోజన కింద మొదటి విడతగా 7000 రూపాయలు పెట్టుబడి సాయం ప్రకటించి రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర నుండి పట్టణం ఆర్టీసీ కూడలి జంక్షన్ వరకు నాలుగు మండలాలకు చెందిన రైతులతో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని రైతులను ఉత్సాహపరిచారు. అనంతరం ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎంతో లబ్ది చేకూర్చారని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతుల బ్యాంక్ అకౌంట్లు్క నేరుగా 7000 మొదటి విడత జమ చేశారని త్వరలోనే మరో విడతగా మొత్తం 20 వేల రూపాయలు జమ చేస్తారని అన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, సూపర్ సిక్స్ హామీలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, బోద్ధపు శ్రీనివాసరావు, గొర్లె నానాజీ,కొలుకులూరు విజయబాబు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, లాలం సోమ నాయుడు, గంధం శివ, చిట్టిబాబు, దంట్ల వెంకటస్వామి,బొద్దపు రమణ, రాజా మహేష్, కూటమి మహిళా నాయకులు మోటారు శ్రీవాణి, ఆడారి మంజు, కర్రి ఝాన్సీ, రాజన నారాయణమ్మ పాల్గొన్నారు.

## గృహాలు నిర్మించుకోవడానికి ముందుకు రండి.. సహాయం అందజేస్తాం: "కొప్పిశెట్టి బుజ్జి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక సచివాలయం పరిధిలోగత ప్రభుత్వం లో ఇచ్చిన లేఔట్ లో పునాది లు కట్టిపూర్తి స్థాయిలో నిర్మాణం జరగని గృహ లబ్ధిదారులతో నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిర్మాణం చేసుకోవడానికి ముందుకు వస్తే వారికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సహాయమందు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని బుజ్జి సమావేశంలో మాట్లాడారు. అందులో భాగంగా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం 1,80,000 రూపాయలు కాకుండా అదనముగా బీసీ, ఎస్సీ లకు 50000/ ఎస్టీ లకు 75000/ రూపాయలు కూటమి ప్రభుత్వం సహాయం అందజేస్తుందని చెప్పారు. గతంలో పునాది కట్టిన వారు ముందుకు వస్తే సహాయంగా 20000/ రూపాయలు వాళ్ల వ్యక్తి గత ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇల్లు పూర్తి కానీ లబ్ధిదారులను గుర్తించి 09 12 2024 నుంచి పునాది స్థాయిలో 15000/, గుమ్మాలయెత్తు స్థాయిలో 30000/, స్లాబ్ స్థాయిలో 40000/ ఇల్లు పూర్తి చేసుకఉన్న వారికి 50000/ రూపాయలు ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ఉప్మాక సచివాలయం లో 34 మంది లబ్ధిదారులను గుర్తించి ప్రతి ఒక్కరికీ 2025 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని నక్కపల్లి చైర్మెన్ కొప్పిశెట్టి బుజ్జీ ఈ వివరాలు తెలియజేశారు. నక్కపల్లి మండలం లో 661 లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని ప్రతి రోజు లేఔట్లను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు సలహాలు ఇస్తూ వారికి మెటీరియల్ రూపంలో మేస్త్రీలను పెట్టి ఇల్లు పూర్తి చేసే విధంగా హౌసింగ్ అధికారులు వారు చర్యలు తీసుకుంటున్నారన్నారు. సమీక్ష సమావేశంలో హౌసింగ్ ఏఈ పి. జగన్, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ జయప్రకాష్, వీఆర్వో కామరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె. కరుణ్ కుమార్ నాయకులు కొప్పిశెట్టి జగదీశ్వరరావు, తోలేటి శ్రీను, యలమంచిలి రమణబాబు, యలమంచిలి వెంకటేష్, గొల్లపల్లి వెంకటప్పారావులు పాల్గొన్నారు.

## లక్క బొమ్మతో జాతీయ జెండా.! ఏటికొప్పాక కళాకారుడు ప్రతిభ..

**నక్కపల్లి,ప్రభాతవార్త**





ఎవరు సాహసించని విధంగా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన లక్క బొమ్మల కళాకారుడు గుత్తి వాసు లక్క బొమ్మతో జాతీయ జెండాను తయారు చేయడమే కాకుండా శాంతికి ప్రతిరూపమైన పావురాలను తయారుచేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. గుత్తి వాసు సుమారు ఆరు రోజులు కష్టపడి ఎవరు ఏనాడు లక్కబొమ్మలతో జాతీయ జెండాలు తయారు చేయలేదు. కానీ వాసు మాత్రం జాతీయ జెండాలను తయారు చేశాడు. లక్క బొమ్మతో రకరకాల బొమ్మలు తయారు చేసే కళాకారులు ఎందుకు జాతీయ జెండాను తయారు చేయకూడదని ఉద్దేశంతో ప్రయోగం చేయడం జరిగిందని, నా ప్రయోగంలో జాతీయ జెండాను లక్క బొమ్మతో తీర్చిదిద్దడానికి అవకాశం దొరికిందని, తయారుచేసిన ఆ జాతీయ జెండాను చూసి ఎంతో ఆనందంగా ఉందని వాసు "ప్రభాతవార్త"కు తెలిపారు. ఇది చూసేందుకు ఆ కళాకారుడు వద్దకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు.

## సంబరాలు చేసుకునే టిడిపి కార్యకర్తలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పులివెందల, ఒంటి మిట్ట జడ్పిటిసి స్థానాల్లో ఊహించిన విధంగా టిడిపి ఘనవిజయం సాధించడం పట్ల పాయకరావు పేట నియోజకవర్గ టిడిపి కన్వీ నర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గురువారం సాయం త్రం పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారనేది ధైర్యంగా ఓటు వేసి నిరూపించి చరిత్ర తిరగరాసారని వెంకటేష్ అన్నారు. సంబరాల్లో టిడిపి మహిళా అధ్యక్షురాలు మున్నిషా బేగం, సర్పంచ్ రెడ్డి వరహాలు, పెదపూడి శంకర్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, గంట నరసింగరావు, అడప గణేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగి ర్యాలీ.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**




ప్రధాన మంత్రి పిలుపుమేరకు గురు వారం హర్ ఘర్ తిరంగి యాత్ర నిర్వ హించే కార్యక్ర మంలో భాగంగా నక్కపల్లి పట్టణం లోని జాతీయ జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వ హించారు. 79వ స్వతంత్ర వేడుకల్లో భాగంగా అధికారులు ,నాయకులు విద్యార్థులతో కలిసి త్రివర్ణ పతాకాలను చేతబట్టి స్కూల్ నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వస్తూ మాతరం మాతరం వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు టిడిపి నియోజకవర్గ శాఖ కన్వీనర్ కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, కూటమి నాయ కులు దాడిశెట్టి ఈశ్వరరావు, కోసూరి శ్రీనివాసరావు, కె వి సత్యనారాయణ(కె.వి), అడ్డూరు లోవ రాజు, కోసూరు శీను( బీసీ), బంగారి శివ, కర్రి వాసు, నమ్మి శ్రీనివాస్, బాలం శివకృష్ణ, కిల్లాడి రాజు, జ్యోతి కృష్ణ, కోనేటి సురేంద్ర, ఉప్పలపు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో టిడిపి గెలుపుతో చీడిగమ్మలలో సంబరాలు

**గొలుగొండ ఆగస్టు 14, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలోనే పులివెందుల జడ్పిటిసికి ఉప ఎన్నిక రావడం ఈ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించడంపై చీడిగుమ్మలలో సంబరాలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవిందా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పాల్గొని ఈ విజయం కూటమి ప్రభుత్వం విజయంగా వర్ణించారు. రాష్ట్రంలో పులివెందులలో జరిగినటువంటి జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని మారెడ్డి లతా రెడ్డి 6033 అత్యధిక ఓట్లతో విజయం సాధించిందన్నారు. గ్రామం లో కార్యకర్తలతో కలిసి సంభ రాలు నిర్వహిస్తు స్వీట్లు పంచారు. సంబరాల్లో కార్యకర్తలకు మహిళలకు స్వీట్లు పంచి బాణసంచా కాల్చారు.

## నియోజకవర్గంలో కనీసం పదివేల ఇళ్లకు పిఎం సూర్య ఘర్,సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలి..

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**

**ఎలమంచిలి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఏడీలు ఏఈలు ద్వారా అధికారులతో సూర్య ఘర్ పథకంపై సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నిర్వహించారు. మీ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారని అంశం ఎప్పటికప్పుడు తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతినెల తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కనీసం 10,000 ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని కూటమీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టామని దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవలను వాట్సాప్ మనమిత్ర ద్వారా అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎలక్ట్రికల్ ఏడీలు ఏఈలు ద్వారా అధికారులు పాల్గొన్నారు.

## రాంభద్రపురం వద్దమోటార్ సైకిల్లిస్ట్‌పై కూలిన భారీ వృక్షం

**- డెక్కన్ కంపెనీ ఉద్యోగి దుర్మరణం.. మరొకరికి స్వల్ప గాయాలు**

**పాయకరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త**



మండలంలోని రాంభద్రపురం సమీపంలో డెక్కన్ ఫైన్ కంపెనీకి వెళ్లే రహదారి వద్ద దారుణ సంఘటన జరిగింది. మండలంలోని రాంభద్రపురం గ్రామానికి సమీపంలో రహదారి పక్కన ఉన్న భారీ గన్నేరు వృక్షం ఒక్కసారిగా కూలిని దుర్ఘటనలో మోటార్ సైకిల్లిస్ట్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దూళ్ళ పేటకు చెందిన తోట శ్రీనివాసరావు(33) పై గత రాత్రి అధికంగా కురిసిన వర్షానికి భారీ వృక్షం కూలిపోవడంతో ఆయన నడుపుతున్న మోటార్ సైకిల్ పై ఉండగానే చెట్టు కింద నలిగి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చున్న పిలియన్ రైడర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడి మృత్యుంజయుడుగా నిలచారు. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. డెక్కన్ రసాయన కంపెనీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న మృతుడు శ్రీనివాసరావు విధుల నిర్వహణ కోసం మోటార్ సైకిల్ పై కంపెనీకి వెళుతుండగా దురదృష్టవశాత్తు భారీ గన్నేరు వృక్షం కూలిపోవడంతో ఈ సంఘటన సంభవించింది. మృతుడు శ్రీనివాసరావు డెక్కన్ ఫైన్ రసాయన కంపెనీలో కాంట్రాక్ట్ విభాగంలో ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నీషియన్ (ఇ మరియు హెచ్) గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందును వెంటనే స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అప్పన్న బాబు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. హుటాహుటిన జేసీబీ సహా కటింగ్ యంత్రాలను రప్పించి వాటి సహాయంతో చెట్టును తొలగించి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాకవరపాలెంలో టిడిపి విజయోత్సవాలు

**మాకవరపాలెం, ఆగస్టు 14, ప్రభాతవార్త**

పులివెందుల, వంటి మెట్ట జెడ్ పిటిసి తెలుగుదేశం కైవసం చేసుకోవడంతో మాకవరపాలెంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసారు. పులివెందుల విజయంతో జగన్ పూర్తి పతనం అయ్యినట్లు అని నినాదాలు చేసారు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్. వై. పాత్రుడు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాకవరపాలెం ఆర్ టి సి కాంప్లెక్స్ వద్ద టిడిపి పార్టీ జెండాలుతో ర్యాలీ నిర్వహించి, టిడిపి తిరుగులేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయ పదంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, టిడిపి నాయకులు వబ్బలిరెడ్డి గోవింద, నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ,టీడీపీ నాయకులు రుత్తల జమిందార్,మళ్ల జయబాబు, పోతల రాంబాబు,రుత్తల జోగిపాత్రుడు,కోసూరి శ్రీను, సుర్ల గౌరీ శంకర్రావు, సిద్దాభత్తుల శీను అధిక సంఖ్యలో టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వృత్తిలో రాణించాలి.. ఊరికి మంచి పేరు తేవాలి. డీఎస్పీ రాఘవులు..




చీపురుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త

నూతనంగా పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరూ వారి వృత్తిలో రాణించి ఉన్న ఊరికి పని చేసే ప్రాంతానికి మంచి పేరును తీసుకురావాలని చీపురుపల్లి డి.ఎస్.పి.ఎస్. రాఘవులు అన్నారు. చీపురుపల్లి జివిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో కోచ్ హేమంత్ నవీనుల సారాధ్యంలో శిక్షణను తీసుకొని నూతనంగా పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను డిఎస్పి అభినందించారు. ఆయన మాట్లాడుతూ నేవీ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సెలవుల సమయంలో ఈ ప్రాంతంలో యువతకు శిక్షణ ఇస్తూ పోలీస్ ఆర్మీ నేవీ ఉద్యోగాల కొరకు సాధన చేయించడం హేమంత్ వంటి వ్యక్తులు పలువురికి ఆదర్శం ఏమన్నారు. రియల్ హీరోలుగా హేమంత్ నవీన్‌లను ఆయన ప్రశంసించారు. సాధించిన పోలీసు ఉద్యోగాలతోనే కాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. ఉద్యోగాలు వచ్చినప్పటికీ మనం ఏ స్థాయి నుండి వచ్చామన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరాశ్కి గురికాకుండా ప్రయత్నాన్ని కొనసాగిస్తే వారి కష్టం తప్పకుండా ఫలితం ఇస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంపుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ గద్దె బాబురావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఎటువంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని ఇప్పటికే వారు శిక్షను తీసుకుంటున్న యువతీ యువకులకు తన వంతుగా సహాయ సహకారాలు అందించానన్నారు. ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరూ ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే విధముగా కళాశాలలో విలువైన వస్తువులు చోరీలకు గురవుతున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు కళాశాల ప్రాంగణానికి రాత్రి గస్తీ తిరిగే వాహనాలను తీసుకురావాలని ఈ సందర్భంగా పోలీసులను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శిక్షణ ఇచ్చిన హేమంత్ నవీన్ లు మాట్లాడుతూ తమ వంతు సహకారంగా ఉచితంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను యువత సద్వినియోగం చేసుకుంటూ ఇప్పటివరకు సుమారు 180 మంది ఉద్యోగాలు ఈ ప్రాంతం నుండి సాధించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, ఎస్సై ఎల్.దామోదర్ రావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కోట్ల కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డి సూర్యప్రభ, ఏఎస్ఐ కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు పురస్కారాలను అందజేసి సాలువులతో సన్మానించారు.

## చీపురుపల్లిలో 'భారీగా హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

చీపురుపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు పలు కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేస్తూభారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేశ్వర ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు సారథ్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మూడు రోడ్ల కూడలి మీదుగా పట్టణ శివారుల వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా అందరూ భారతీయులమనే భావనను చాటిచెప్పాలని ప్రధాన సంకల్పంతో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. భారీ త్రివర్ణ పతాకాన్ని ర్యాలీలో ప్రదర్శిస్తూ భారత్ మాతాకు జై అంటూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు త్రినాద్ రామ్మీ, బిజెపి నాయకులు గేదెల భుజంగం విజయనగరం సోషల్ మీడియా కన్వీనర్రా మారావు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాయుడు, యడ్ల రమణ,చిరంజీవి, చందక బాలకృష్ణ,రామునాయుడు, గౌరీనాయుడు, బీజేపీ నాయకులు చింతాడ రాజేష్,పలు కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, విద్యార్థి నాయకుడు తుమ్మగంటి వంశీ, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడం హర్షణీయం : ఎంపీ శ్రీభరత్



శృంగవరపుకోట,ఆగస్టు14,ప్రభాతవార్త

పేదలకు ఉచిత వైద్యం అందించడం హర్షణీయమని విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు.మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చినఖండేపల్లి(సాయి పల్లి)గ్రామ పరిధిలో శ్రీసత్య సాయి దివ్యామృతం ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు కోటి 80లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న వంద పడకల ఉచిత క్యాన్సర్ అండ్ కిడ్నీ డయాలసిస్ ఆశుపత్రి భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో చాలా మంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అలాంటి వ్యాధి గ్రస్తులకు ఉచిత క్యాన్సర్ ఆశుపత్రి ద్వారా మంచి సేవలందుతాయని తెలిపారు.అనంతరం శ్రీసత్య సాయి ట్రస్టు నిర్వాహకులు శ్రీ కుమార్ సాయి బాబా ఎంపీని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,విశాఖ టీడీపీ నాయకులు గండి బాబ్జీ,రాష్ట్ర లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు బీశెట్టి బాబ్జీ, సత్య సాయి ట్రస్టు సభ్యులు పలు గ్రామాల సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## త్వరలో జిందాల్ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు: ఎంపీ భరత్

శృంగవరపుకోట,ఆగస్టు14,ప్రభాతవార్త



యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ తెలిపారు. గురువారం మండలంలోని ముషిడి పల్లి పంచాయతీ చినఖండేపల్లి గ్రామ పరిధిలో నిర్మాణం చేపట్టనున్న ఉచిత క్యాన్సర్ ఆశుపత్రి భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతం పరిధిలో త్వరలో జిందాల్ సంస్థ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు జరగనున్నాయని తెలిపారు.పార్కులు ఏర్పాటు జరిగితే సుమారు 30నుంచి 40వేల మందికి ఉపాధి దొరుకుతుందని ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కొందరు వ్యక్తి గత స్వార్థంతో పార్కుల ఏర్పాటుకు అడ్డుతగులుతున్నారని ఎన్ని ఆటంకాలు ఎదురైనా పదిమందికి ఉపయోగపడే పరిశ్రమలు రానున్నాయని ఎంపీ భరత్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ పాల్గొన్నారు.

## కేసలి పిఎసిఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన మాదిరెడ్డి

పాచిపెంట, ఆగస్టు14,ప్రభాతవార్త



కేసలి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షు నిగా మాదిరెడ్డి మజ్జ రావు, ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీక రించారు. పరపతి సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ప్రభు త్వం నియమించిన డైరెక్టర్లుగా ఎం పోలి నాయుడు, పంటల తిరుపతిరావు మాదిరెడ్డి మజ్జారావు అధ్యక్షునిగా త్రీ మ్యాన్ కమిటీ ద్వారా ఎంపిక ప్రభుత్వం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భవనంలో గురువారం పైన ఉదహరించిన ముగ్గురు బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన మరియు శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాకు అవకాశం ఇచ్చిన సంధ్యారానికి రుణపడి ఉంటామని అధ్యక్షులు డైరెక్టర్ల అన్నారు. మాకు ఇచ్చిన బాధ్యతలు తూచా తప్పకుండా రైతులుకి అందుబాటులో ఉంటూ రైతు శ్రేయస్సుకే తమవంతు కృషి చేస్తామని ప్రమాణం చేశారు. అదేవిధంగా మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములో రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతుల కొరకే పర్చస్ సంఘాలు నిరంతరం పని చేస్తాయని ఆయన అన్నారు. టిడిపి అధ్యక్షులు యుగంధర్ మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం యువత అధ్యక్షులు సిహెచ్ కనక, పాచిపెంట ఎంపీటీసీ ఉమా మోసూరు పిఏ ఎసిఎస్ అధ్యక్షులు పి సింహాచలం, ఏఎంసీ డైరెక్టర్ పి.నర్సింగ రావు మండలటిడిపి ఉపాధ్యక్షులు కే పోలి నాయుడు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూంమంత్రి దృష్టికి నిర్వాసితుల సమస్యలు

శృంగవరపుకోట,ఆగస్టు14,ప్రభాతవార్త



జిందాల్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జరిగిన సమావేశంలో పాల్గొన్న హెూంమంత్రి వంగలపూడి అనితకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వినతిపత్రం అందజేశారు.సమస్యలు పరిష్కరించాలని గత 55రోజులుగా నిర్వాసితులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా ఎవరూ స్పందించక పోవడం అన్యాయమన్నారు.జిందాల్ యాజమాన్యం నిర్వాసితులకు చాలా అన్యాయం చేసిందని భూములు అప్పగించే సమయంలో ఇచ్చిన హమీలు ఏఒక్కటి నెరవేర్చలేదన్నారు. జిందాల్ సంస్థ చేసిన మోసంపై చాలా సార్లు కలెక్టర్ కు ధరఖాస్తులు చేసుకున్నామని వెంటనే విచారణ జరిపించాలని అలాగే తాటిపూడి నీటిని కేవలం వ్యవసాయం, తాగునీటికి మాత్రమే ఉపయోగించాలని హెూంమంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## 70ఏళ్ళు దాటినా మాకు ఇదే పరిస్థితి ఇదే దుస్థితి-గిరిజనులు ఆవేదన...



శృంగవరపుకోట,ఆగస్టు14,ప్రభాతవార్త

మాకు ఇదేం దుస్థితి పట్టిందని మండలం లోని మూల బొడ్డవర పంచాయతీ పక్కా కొండ ప్రాంతాల్లో ఉన్న చిట్టంపాడు గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రేషన్ సరుకుల కోసం గిరిజనులు ప్రతీ నెల కొండ ప్రాంతం నుంచి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న దిగువ ప్రాంతమైన అమ్మపాలెం గ్రామంలో ఉన్న రేషన్ డిపోకు రావాల్సి ఉంది.చిట్టంపాడుకు పక్కా రోడ్డు లేకపోవడంతో పెద్ద పెద్ద రాళ్ళపై కాలినడకన రేషన్ సరుకుల కోసం కొండదిగి రావల్సిన దుస్థితి ఏర్పడింది.స్వాతంత్ర్య వచ్చి 70ఏళ్ళకు పైగా అవుతున్నా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. అప్పుడు ఇప్పుడు అదే పరిస్థితి.ఎన్నికల సమయంలో ఓట్లు కోసం మాత్రమే ప్రజా ప్రతినిధులు కొండెక్కు తారు. హమిలిస్తారు. ఆతరువాత మరి కన్పించరు. మాసమస్యలు,వినతులు మొర పెట్టుకున్నవరకే మిగులు తుంది. కానీ పట్టించుకునే నాధుడే లేడు.ఇంకెన్నాళు ఈదుస్థితి. మాప్రాంతాలు అభివృద్ధి చెందవా మాబతుకులు మారవా ఆభగవంతుడుకే తెలియాలి.

## చంద్రబాబుని ఏక వచనంతో మాట్లాడే అర్హత మీకు లేదు..

### మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి విజయనగరం డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున హెచ్చరిక..

చీపురుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త

పులివెందులలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగి కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే ఓర్చుకోలేక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఏక వచనలతో విమర్శలకు దిగుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భాషా సంస్కృతిని నేర్చుకోవాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున హితవపలికారు. గురువారం నాడు చీపురుపల్లిలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరుపుతున్న సమయంలో రౌడీ మూకలతో ఆగడాలను సృష్టించడానికి జగన్ గుండాలు ప్రయత్నిస్తే రాజ్యాంగబద్ధంగా పోలీసులు అడ్డు తగిలినందుకు డిఎస్పి చూస్తాం చూస్తాం కానీ కానీ అంటూ పోలీసులను రెచ్చగొట్టడం వంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మాజీ సీఎం స్థాయిలో ఉన్న మీరు ప్రజల్ని కార్యకర్తలని చైతన్యంతో పరుచుకొని పార్టీ కార్యక్రమాలు సరి చేసుకోలేకపోవడం వల్లే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించి తగిన బుద్ధి చెప్పారు అన్నారు. మీరు అధికారులు ఉండగా కుప్ప మున్సిపల్ ఎన్నికల్లో ఓటరు భయభ్రాంతులకు గురిచేస్తూ చిరు వ్యాపారుల ఇళ్లల్లోకి వెళ్లి మీరు భయపెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు.పులివెందులలో మొదటిసారిగా ప్రజాస్వామ్యం గెలిచిందని రాష్ట్ర ప్రజలంతా దీన్ని గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## అరికాతోటలో పొలంబడి కార్యక్రమం



రామభద్రపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల అరికా తోట గ్రామమలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడమైనది. పురుగుమందులు వాడకం తగ్గించి మిత్ర పురుగులు ను సంరక్షంచాలి అని తెలిపారు. నానో యూరియా 500ఎంఎల్ ఎకరాకు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమరా శివ రైతు సేవా కేంద్ర సిబ్బంది పి.రేవతి పాల్గొన్నారు. వరి నాట్లు వేసే సమయంలో నారు చివర్లు తృంచడం వలన కాండం తోలుచు పురుగుని నివారించవచ్చని తెలిపారు.

## జిన్నాంలో పల్లెపల్లెకు "జనవాణి"

గజపతినగరం, ఆగస్టు 14, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "పల్లె పల్లెకు జనవాణి" కార్యక్రమాన్ని గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు విస్తృతంగా చేపడుతున్నారు. మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని జిన్నాం, లింగాల వలస గ్రామాలలో జనవాణి కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం పట్ల రైతులు నుంచి మంచి స్పందన లభిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడి దుర్గాప్రసాద్, మండల లక్ష్మ నాయుడు గేదల చంద్రశేఖర్, పైల చిన్న, కృష్ణ, రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విజయనగరం, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి



నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రీప్రైమరీ నుండి రెండవతరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక, మీరాబాయి తదితర వేషాధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధం గా మిగిలిన తరగతి విద్యార్థులకు సంగీతం, నృత్యం, వక్తృత్వం, వ్యాసరచన తదితర విషయాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కృష్ణ జన్మాష్టమిని ఎందుకు జరుపుకుంటారో, దాని ప్రత్యేకతను 'గురించి విద్యార్థులుకు చక్కగా వివరించారు.. కొంతమంది విద్యార్థులు ఉట్టి సంబరంలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో" పాల్గొన్న పాఠశాల ఛైర్మెన్ కె.ఎ. పి. రాజు(శివ) మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకత వేరని, తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపీకా వల్లభునిగా, పెద్దలకు గీతా కారునిగా ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటాడని, అందుకే శ్రీకృష్ణుని జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటామని శ్రీకృష్ణుని గురించి. చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల వైస్ చైర్మన్ చంటి,ప్రిన్సిపల్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు విచిత్ర వేషధారణలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను వారు ప్రశంసించారు.

## బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

బాడంగి, ఆగస్టు 14, ప్రభాతవార్త



బాడంగి మండలం కోడూరు, బాడంగి గ్రామంలో పొలంలో కునుకు రామకృష్ణ, కొల్లి గోపాలు, టి.ధనలక్ష్మి అను రైతులకు దొండపాదులకు కూరగాయలు, వరి పంటలకు కవర్లో పెట్టి 100 లీటర్లు క్వాలిటీ ద్రవ జీవామృతం చేయడం జరిగింది. ఈ ద్రవ జీవామృతం పిచికారి చేసి ఆరోగ్యకరమైన భూమి, పంటలు రైతులు పండించి అందించవలసినదిగా కోరుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ తెలిపారు. హాజరు కోడూరు, బాడంగి గ్రామ రైతులు ఐసిఆర్పిఎస్ ఎం.సుభద్ర, టి.రామలక్ష్మి. ట్రైన్ ఐసిఆర్ పి.టి ధనలక్ష్మి హాజరు కావడం జరిగింది.

## బీజేపీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగ" ర్యాలీ

గజపతినగరం, ఆగస్టు 14, ప్రభాతవార్త



మండలంలోని మదుపాడ గ్రామంలో గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎం. భాస్కర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ రెడ్డి పావని, జిల్లా ఉపాధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు, జిల్లా నాయకులు దొగ్గ దేవుడు బాబు, మండల అధ్యక్షులు భాస్కర్, ప్రధానకార్యదర్శి కే.తవుడు, వైస్ ప్రెసిడెంట్ వి.సత్యనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ బేకరీ హెూటల్స్‌పై ఉక్కుపాదం : శానిటరీ ఇన్స్పెక్టర్

సాలూరు, ఆగస్ట్ 14, ప్రభాతవార్త



పట్టణంలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ కల్తీ అలాగా నిల్వఉంచిన ఫుడ్ ను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెూటల్స్ ఇంకా స్వీట్ బేకరీలపై శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఉక్కుపాదం మోపారు. గురువారం సిబ్బందితో జైపూర్ రోడ్డు పక్కన ఉన్న బేకరీ హెూటల్స్ ను ఆకస్మికంగా తనికీలు చేపట్టారు. అలాగే రోజువారి తినుబండారాలు తయారు చేసే ఖార?నాలు శుభ్రత పాటించాలని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాకుండా ఫ్రిజ్లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగా నిల్వఉంచిన ఫుడ్, పరిశుభ్రత పాటించని వారికి 3 వేలు ఫైన్ విధించామని స్థానిక విలేకరుల కుతెలియజేశారు.శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవుడు బాబుకు ఘన సత్కారం



నెల్లిమర్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త

బిజెపి పార్టీ బీసీ విభాగం జిల్లా కన్వీనర్‌గా ఇటీవల నియమితులైన పొన్నాడ దేవుడు బాబు కు రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం నెల్లిమర్లలో జరిగిన కార్యక్రమంలో ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు తంగేడు భాస్కరరావు మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి దేవుడు బాబు ఇంతకాలం చేసిన కృషికి ఈ పదవితో గుర్తింపు లభించినట్లు అయిందని అన్నారు. కార్యక్రమంలో భాస్కర్ రావు తో పాటు సంఘం ప్రతినిధులు జంపా చిన్న, చిట్టి బాబు, రాజారావు, ఉపాధ్యక్షులు తాతారావు, శ్రీను టౌన్ కమిటీ ప్రెసిడెంట్, పైడిశెట్టి సతీష్, చల్లారావ, రమణ, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## రూ1.20.000 కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అపరాధ రుసుము వసూలు

కురుపాం, ఆగస్టు 14, ప్రభాతవార్త



నాటు సారా నిర్మూలనలో భాగంగా నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న చినమేరంగి గ్రామ పరిధిలో నాటు సారాయి తయారీ, రవాణా, అమ్మకాలు నిరోధించే కార్యక్రమంలో భాగంగా 24 గంటలు పనిచేసి విధంగా 04 గురు కానిస్టేబుళ్లను డిప్యూటీ చేసి నాటు సారాపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నాటు సారాయి కేసు లో పట్టుబడిన ప్రతి ఒక్క ముద్దాయిను తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేసి వారి నుండి ఇప్పటివరకు రూ.1,20,000 అపరాధ రుసుము వసూలు చేశామన్నారు. ఈ క్రమంలో ప్రజలు నాటు సారాయి తయారీ- రవాణా- అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్‌కు తెలియజేయాలని, నాటు సారా నియంత్రణలో ప్రజలు, ప్రజాప్రతిధులు సహకరించాలని ఆయన కోరారు.

## ఈనెల 18 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం: తహశీల్దార్ బాలమురళి



బలిజిపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

బలిజిపేట మండల తాసిల్దార్ బాలమురళీకృష్ణ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మన్యం జిల్లాలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజలు ఏమైనా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉండాలని జాలర్లు వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని తెలియజేశారు. వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## చైన్ స్నాచింగ్‌పై కేసు నమోదు

భోగాపురం,ఆగస్టు 14, ప్రభాతవార్త

భోగాపురం పోలీసులు గురువారం చైన్ స్నాచింగ్ కేసు నమోదు చేశారు, విశాఖపట్నం, శివాజీపాలెం కి చెందిన బూర ఆదిలక్ష్మి భోగాపురం మండలం, రామదాసుపేట గ్రామం బంధువుల ఇంటికి విశాఖపట్నం నుండి బస్సు లో వచ్చి ఎ .రావివలస జంక్షన్ లో బస్సు దిగి రామదాసుపేట నడుచుకొని వెళ్లుచుండగా ఆమె వెనుకనుండి మోటార్ సైకిల్ పై గుర్తు తెలియని అసామి వచ్చి ఆమె మెడలో ఉన్న పుస్తుల తాడు, చైన్ తెంపుకొని వెళ్ళిపోయినట్లు బాధితురాలు భోగాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ చోరీ సంఘటనలో 2 1/2 తులాలు పోయినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు ఆమె పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా విద్యార్థులు మధ్య చెస్ పోటీలు

గరివిడి ఆగస్టు,14 ప్రభాతవార్త



స్థానిక శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాల స్వామి ఆలయంలో విద్యార్థుల మధ్య చెస్,డ్రాయింగ్ పోటీలు ఆలయ యజమాన్య ప్రతినిధులు నిర్వహించారు. ఈ నెల పోటీల్లో 16న కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే పోటీల్లో ఎనిమిది పాఠశాలలకి చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. విజేతలకు కృష్ణాష్టమి సందర్భంగా బహు మతులు ప్రధానం చేయనున్నట్లు ఆలయ ధర్మకర్త బమ్మిడి అప్పలస్వామి తెలిపారు. పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం పట్ల కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ అభినందనలు తెలిపారు.

## సెంచూరియన్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

నెల్లిమర్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజుకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్ టిఇ) 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ ఫర్ బెస్ట్ ఇంజనీరింగ్ ఎడ్యుకేటర్ అవార్డును బహూకరించింది. గురువారం సాయంత్రం మదనపల్లెలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో జరిగిన ఓ కార్యక్రమంలో (ఐఎస్ టిఇ) అధ్యక్షుడు డాక్టర్ దేశాయ్, అనంతపురం జెఎన్టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీపై పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. విద్యార్థులు మూడో సంవత్సరం నుంచే ఉన్నత విద్య, ఉద్యోగం అనే రెండు ఆప్షన్లతో ముందుకెళ్లాలన్నారు. అలాగే నిరంతర విద్య, సమయపాలన వంటి లక్షణాలు ఉండాలన్నారు. పరిపాలనా విభాగంలో ఉన్నవారు కోపం, ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలను తీసుకోరాదని సూచించారు.





## వరల్డ్ గేమ్స్‌లో.. స్కేటింగ్‌లో ఆర్యకు పతకం మిస్

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్ 2025లో ఇన్‌లైన్ స్కేటింగ్‌లో ఆర్యన్‌పాల్ 4వ స్థానంలో నిలిచి చారిత్రాత్మక పతకాన్ని కోల్పోయాడు. అంతకు ముందు పూల్ హేబాల్ మిక్స్‌డ్ ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్‌లో క్యూయిస్ట్ శివమ్ అరోరా వైఫల్యం చెందిన తర్వాత భారత్ వరుసగా ఓటమి చెంది నాల్గవ స్థానంలో నిలవడం ఇది రెండవసారి. చైనాలోని చాంగ్డులో గురువారం జరిగిన ఇన్‌లైన్ స్కేటింగ్ ప్రోగ్రామ్‌లో ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్ ఓటమిపాలై స్వల్ప దూరంలో పతకాన్ని సాధించడంలో విఫమయ్యాడు. పురుషుల 200 మీటర్ల ద్యూయల్ టైమ్ ట్రయల్స్ ఈవెంట్‌లో ఆడుతున్న ఆర్యన్‌పాల్, క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 17.818 సెకన్ల సమయంతో 8వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. అతను ఫైనల్స్‌లో తన సమయాన్ని గణనీయంగా 17.664 సెకన్లకు పెంచుకున్నాడు, కానీ కొలంబియాకు చెందిన జువాన్ ఎడ్వర్ టాస్కాన్ హోల్గుయిన్ చేతిలో 0.083 సెకన్ల తేడాతో పతకాన్ని కోల్పోయాడు. ఆర్యన్‌పాల్ ఇంకా ట్రాక్‌లో మరో రెండు ఈవెంట్‌లు ఉన్నాయి, పురుషుల స్ప్రింట్ 500 మీటర్లు + డి మరియు పురుషుల స్ప్రింట్ 1000 మీటర్ల ఈవెంట్లలో ఆర్యన్ పతకం సాధించడానికి మరో అవకాశం పొందుతాడు. కాగా రాకెట్‌బాల్‌లో జరిగిన మహిళల, పురుషుల వ్యక్తిగత ఈవెంట్లలో భారతదేశానికి చెందిన శిపా దేవి మరియు జ్యోతికళ్యాణ్ కోసెట్టి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

### మహిళల టి20లో 0 రన్‌కే

# 10 మంది ఔట్

### నాలుగు పరుగులకే ఆలౌట్

### 2 బంతుల్లోనే మ్యాచ్ గెలుపు







**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టడం, తక్కువ స్కోరుకే ఆలౌట్ అవ్వడం సాధారణమే. అసలు టీ20 క్రికెట్ అంటేనే ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లు, భారీ స్కోర్లు, సిక్సర్ల వర్షం. కానీ, కొన్నిసార్లు క్రికెట్ అనూహ్యమైన పరిస్థితులను సృష్టిస్తుంది. అలాంటి ఒక అద్భుతమైన సంఘటన క్రికెట్ చరిత్రలో తాజాగా జరిగింది. రాజస్థాన్‌లో జరిగిన ఒక మహిళల టీ20 మ్యాచ్‌లో ఇంతవరకు ఎవరూ చూడని ఒక అసాధారణమైన సంఘటన జరిగింది. ఒక జట్టులోని 10 మంది బ్యాట్స్‌మెన్‌లు డకౌట్ కావడం, ఆ జట్టు మొత్తం 4 పరుగులకే ఆలౌట్ అవడం, ప్రత్యర్థి జట్టు కేవలం రెండు బంతుల్లోనే మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. ఇది క్రికెట్ చరిత్రలోనే ఒక వింతైన రికార్డు. ఈ మ్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్ నిర్వహించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో సికర్, సిరోహి జిల్లాల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సిరోహి జట్టు బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్ బాట పట్టారు. 9వ స్థానంలో వచ్చిన బ్యాట్స్‌మెన్ మాత్రమే 2 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ అయ్యారు. ఎక్స్‌ట్రాల ద్వారా మరో 2 పరుగులు రావడంతో, సిరోహి జట్టు మొత్తం స్కోరు కేవలం 4 పరుగులకు ఆలౌట్ అయింది. సిరోహి జట్టు ఇచ్చిన 5 పరుగుల లక్ష్యం సికర్ జట్టుకు చాలా సులువుగా మారింది. సికర్ జట్టు ఓపెనర్లు కేవలం 2 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించారు. ఇలా కేవలం 2 బంతుల్లో మ్యాచ్ గెలిచి, 10 వికెట్ల తేడాతో సికర్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ రికార్డు పురుషుల క్రికెట్‌లో ఇప్పటివరకు జరగలేదు. ఈ మ్యాచ్ టీ20 క్రికెట్ చరిత్రలో ఒక విచిత్రమైన, మరచిపోలేని సంఘటనగా నిలిచిపోయింది.

### సిన్సినాటి ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకి

# సబలెంకా, స్వియాటెక్



**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, నంబర్ 3 సీడ్ ఇగా స్వియాటెక్ దూసుకెళ్లారు. గురువారం జరిగిన టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజాస్ మనెరోను 6-1, 7-5 తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో ఇది ఆమెకు 50వ విజయం. 1 గంటా 35 నిమిషాల్లో సొరానా సిర్‌స్టియాపై 6-4, 6-3 తేడాతో ఓటమి పాలైన స్వియాటెక్ వరుసగా మూడో సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. స్వియాటెక్ మ్యాచ్‌ను మెరుపు వేగంతో ప్రారంభించి, తక్షణ బ్రేక్‌కి దారితీసే క్రమంలో ముగ్గురు క్లీన్ విన్నర్లను ఓడించింది మొదటి సెట్ అంతా ఆమె ఆధిక్యాన్ని కొనసాగించింది. సిర్‌స్టియా చేసిన రెండు డబుల్ ఫాల్ట్‌లు పోల్‌కు రెండవ సెట్‌లో కూడా ఆధిక్యాన్ని అందించాయి. తరువాతి గేమ్‌లో స్వియాటెక్ తన సొంత రెండు ఫాల్ట్‌లతో ముందుకెళ్లింది. స్వియాటెక్ రెండవసారి సర్వ్‌ను వదులుకునే ముందు 4-1 ఆధిక్యాన్ని సాధించింది. ప్రస్తుత క్యాలెండర్‌లో స్వియాటెక్ ఇంకా ఫైనల్‌కు చేరుకోకుండా ఆడిన మూడు జూగితి 1000 ఈవెంట్‌లలో సిన్సినాటి ఒకటి. గత రెండు సంవత్సరాలలో ఆమె ఇక్కడ సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది, 2023లో ఆ దశలో కోకో గౌఫ్ చేతిలో, గత సంవత్సరం సబలెంకా చేతిలో ఓడిపోయింది. ఆమె తదుపరి 12వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాను 3-6, 7-6 (75), 6-1తో ఓడించిన అన్నా కాలిన్స్కయాను ఎదుర్కొంది.

### సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్‌లో..

# గుకేష్ వరుస విజయాలు




**న్యూఢిల్లీ:** సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ కరువానాను ఓడించాడు. చివరి రెండు రాపిడ్ గేమ్‌లలో గుకేష్ వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు. అమెరికాలోని మిస్సోరిలో జరిగిన 2025 సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ర్యాపిడ్ ప్రోగ్రామ్ చివరి రౌండ్‌లో టోర్నమెంట్ లీడర్ ఫాబియానో కరువానాను ఓడించి ఆశ్చర్యపరిచాడు. వరుసగా మూడో రోజు, గుకేష్ తన మొదటి మ్యాచ్‌లో 43వ ఎత్తుగడలో కేవలం 2 సెకన్ల వ్యవధిలో రెండు పాన్‌లను తప్పుదారి పట్టించి, యుఎస్‌ఎకు చెందిన లీనియర్ డొమింగ్యూజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొన్నాడు. అయితే, తదుపరి అతను బలంగా పుంజుకుని, తరువాతి రౌండ్లలో అమెరికా కు చెందిన వెస్లీ సో, చివరి రౌండ్లో లీడర్ ఫాబియానో కరువానాపై వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు.

గుకేష్ కరువానా నాలుగు మ్యాచ్‌ల విజయ పరుగుకు బ్రేక్ వేసి టోర్నమెంట్‌లో అతనికి తొలి ఓటమిని అందించాడు. రాపిడ్ విభాగంలో 16/18 పాయింట్లతో కొత్త గ్రాండ్ చెస్ టూర్ రాపిడ్ బ్లిట్జ్ రికార్డును నెలకొల్పకుండా అడ్డుకున్నాడు. మూడవ రోజు ఈ రెండు విజయాలతో, గుకేష్ ఇప్పుడు తొమ్మిది రాపిడ్ రౌండ్లలో 10 పాయింట్లతో ఎగబాకాడు, 18గేమ్‌ల బ్లిట్జ్ ప్రోగ్రామ్ వైపు వెళ్లే ముందు పోడియంకు కేవలం ఒక పాయింట్ దూరంలో ఉన్నాడు. ఫాబియానో కరువానా 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగాడు. అతని దేశస్థుడు లెవాన్ అరోనియన్ 13 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాడు.

### పురుషుల హాండ్రెడ్ లీగ్‌లో

# సూపర్ ఛార్జర్స్ థ్రిల్లింగ్ విక్టరీ

### చివరి బంతికి సిక్సర్‌తో గెలుపు



**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ సంచలన విజయం సాధించింది. నరాలు తెగే ఉత్కంఠ నడుమ సధరన్ బ్రేవ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి గెలుపొందింది. గెలుపునకు 5 పరుగులు కావాల్సిన తరుణంలో గ్రహం క్లార్క్ నమ్మశక్యం కాని రీతిలో ఆఖరి బంతిలో సిక్సర్ బాది సూపర్ ఛార్జర్స్‌ను గెలిపించాడు.

తైమాల్ మిల్స్ వేసిన స్లో డెలివరీని క్లార్క్ అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. ఈ సిక్సర్‌తో సధరన్ బ్రేవ్ వరుసగా విజయాలకు బ్రేక్ పడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సధరన్ బ్రేవ్ లారీ ఇవాన్స్ (53), జేమ్స్ కోల్స్ (49 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 100 బంతుల్లో 5 వికెట్లు నష్టానికి 139 పరుగులు చేసింది.

సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో జేకబ్ డఫీ 3, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ గెలుపు కష్టమన్నట్లుగా సాగింది. అయితే గ్రహం క్లార్క్ మ్యాచ్ స్వరూపానేనన మార్చేశాడు. కీలక తరుణంలో 24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 38 పరుగులు చేసి తన జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అతడికి మిచెల్ సాంట్నర్ (24) సహకరించాడు.

అంతకు ముందు జాక్ క్రాలే (29), హ్యారీ బ్రూక్ (24) ఓ మోస్తరు స్కోర్లు చేసి సూపర్ ఛార్జర్స్‌ను మ్యాచ్‌లో ఉంచారు. బ్రేవ్ బౌలర్లలో ఓవర్టన్ 3, జోఫ్రా ఆర్చర్, తైమాల్ మిల్స్ తలో 2 వికెట్లు తీశారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.